మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

అభివృద్ధి పథంలో అచ్చంపేట:ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

అచ్చంపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త:అచ్చంపేటను అభివృద్ధి దశలో తీసుకుపోయే విధంగా పనిచేయాలని ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ సూచించారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో 2024-25 బడ్జెట్ సమావేశం మున్సిపల్ చైర్మన్ ఎట్ల నర్సింహ్మగౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, అడిషనల్ కలెక్టర్ కుమార్ దీపక్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అభివృద్ధి పథంలో తీసుకొని పోవడానికి సమన్వయంతో పనిచేయా లన్నారు. పట్టణ సుందీకరణకు ముఖ్యంగా డ్రైనేజీ వ్యవస్థ తాగునీరు రోడ్లు, ఆహ్లాదకరమైన ప్రదేశాలు అవసరమని, వీటిపై ప్రతి ఒక్కరు శ్రద్ద పెట్టాలని సూచించారు. పట్టణంలో సీతారాల గుట్ట వద్ద ప్రభుత్వ స్థలంలో ఇంజనీరింగ్ కళాశాల నిర్మించడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా పట్టణ ప్రజలు సెలవు దినాల్లో సేద తీరేందుకు ఆహ్లాదకరంగా పార్కులు నిర్మించి పట్టణాన్ని సుందరీకరంగా మారుస్తానన్నారు. గత ప్రభుత్వంలో అభివృద్ధి పనులు చేయడంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిర్లక్ష్యం వహించారని, పార్టీలకతీతంగా కౌన్సిలర్లు సమన్వయంతో అభివృద్ధే ధ్యేయంగా పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా ఇంటి పన్నులు వసూలు చేయాలని వచ్చే ఆదాయంతో పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు.కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాం సుందర్, ఏఈ హేమలత, కౌన్సిలర్లు, ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు.

జోరుగా ఇటుక బట్టీల దందా..



1. ఇటుకలను కాల్చడానికి వినియోగించే బొగ్గు
2. ఇటుక బట్టీల వద్ద నిల్వ చేసిన కలప, మట్టి
3. రహదారికి సమీపంలో ఇటుక బట్టీల నిర్వహణ

జిల్లా కేంద్రంలో దాదాపు 20 పై చిలుకు ఇటుక బట్టీల వ్యాపారం జోరుగా కొనసాగుతుంది. ప్రధాన రహదారులకు అతి సమీపంలో ఉండడం వల్ల దుమ్ము దూళి వల్ల కలుషితం కావడం వల్ల అటు గుండా ప్రయాణించే వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. పొట్ట చేతబట్టుకుని కడుపు నింపుకోవడానికి వలసలు వస్తున్న వారి చిన్నారుల బంగారు భవిష్యత్తు మట్టిలో పోసిన పన్నీరులా మారింది. చిట్టి చిట్టి చేతులతో ఓనమాలను రాయాల్సిన చేతులు ఇటుక బట్టీల మట్టిలో బాల్యం మగ్గిపోతుంది.

ప్రభుత్వ ఆదాయానికి దర్జాగా గండి ... రహదారి దగ్గరలో ఇటుక బట్టీల తయారి .... అటువైపు కన్నెత్తి చూడని అధికారులు ....

ఇతర ప్రాంతాల నుండి వచ్చి ఇటుక బట్టీల వద్ద పని చేస్తున్న కార్మికులు

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదాయానికి దర్జాగా గండి కొడుతూ, నిబంధనలకు పాతర వేస్తూ దర్జాగా ఇటుక బట్టీలు కొనసాగు తున్న సంబంధిత అధికారి అటువైపు కన్నెత్తి చూడకపోవడం వెనుక అనుమా నాలు వ్యక్తం అవుతున్నాయి. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపం, క్షేత స్థాయి అధికారుల అలస్వతం ఇటుక బట్టీలు కొనసాగించాలంటే గనులు, కా ర్మిక, రెవిన్యూ , ట్రాన్స్ కో,కాలుష్య నియంత్రణ , రవాణా శాఖ అధికారుల అనుమతులు తీసుకోవాల్సి ఉండగా పలు ఇటుక బట్టీల వారు అవన్ని గాలికి వదిలి దర్జాగా నడిపిస్తున్నారు. సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడం తో నిబంధనలను గాలికి వదిలివేస్తున్నారన్న ఆరోపణలు చాలానే ఉన్నాయి. పలు ఇటుక బట్టీల్లో చిన్నారులు సైతం పని చేస్తుండటంతో పాటు విద్యుత్ చౌర్యం, అర్ధరాత్రి వేల అక్రమ కలప వస్తున్నాయని అటువైపు సంబంధిత అధికారి చూడటం లేదన్న విమర్శలు చాలానే ఉన్నాయి. మెట్‌పల్లి, హైదరా బాద్ రోడ్డు ప్రాంతాలకు వెళ్లే ప్రధాన రహదారికి సమీపంలో ఇటుక బట్టీలు ఉండడం వల్ల వచ్చి పోయే వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారు. ఇటు క బట్టీల వద్ద ఇటుకలను కాల్చే సమయంలో గాలి కలుషితం కావడం వల్ల శ్వాసకోస వ్యాధులు, కండ్లలో దుమ్ము దూళి పడి కండ్లకు సంబంధించిన వ్యాధులు వచ్చే అవకాశాలు మెండుగా ఉంటాయని వైద్యులు వివరిస్తున్నారు. అక్రమంగా మట్టిని చుట్టూపక్కల సూదూర ప్రాంతాల నుంచి, చెరువుల నుంచి తీసుకుని వచ్చి వందల ట్రిప్పులు నిల్వ చేస్తున్నారు. దీంతో సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపంతో ప్రభుత్వ ఆదాయానికి ఇటుక బట్టీల నిర్వాహకులు గండి కొడుతున్నారు.

ఇటుక బట్టీలో శ్రమ దోపిడి....

ఇటుక బట్టీల్లో పని చేయడానికి స్థానికులు పెద్దగా ఆసక్తిని కనబరచరు. దీం తో ఇతర ప్రాంతాల నుండి కొంత నగదును అడ్వాన్స్ రూపంలో చెల్లించడం జరుగుతుంది. ఇటుక బట్టీల్లో పనిచేయడానికి ఆడ మగ కుటుంబాలతో కలిసి వచ్చి ఇక్కడ పని చేయడం జరుగుతుంది. మధ్యాహ్నం వేళ్లలో ఈ పని చేయ డానికి రాదు కాబట్టి తెల్లవారు జామున సుమారు 3 గంటల నుండి ఉదయం 11 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి రాత్రి వరకు బట్టీల తయా రీలో కార్మికులు పని చేయడం జరుగుతుందని కార్మికులు తెలిపారు. బట్టీల్లో పనిచేస్తున్నకార్మికుల శ్రమను దోపిడి చేస్తుండటంతో సంబం ధిత అధికారులు ఏ ఒక్క చర్యలు చేపట్టకపోవడం విశేషంగా మారింది.

దర్జాగా ప్రభుత్వ ఆదాయానికి గండి...

సీనరేజి చార్జీలు చెల్లించక పోవడం, వే బిల్లులు లేకపోవడంతో పాటు లక్ష ఇటుకలు తయారు చేస్తే రూ 16వేలు గనుల శాఖకు అనుమతి కోసం చెల్లించాల్సి ఉండగా ఇవేమి కనిపించడం లేదని, ఎంతలా అంటే ఇటీవల ఓ ఇటుక బట్టీల దగ్గర మైనర్లు పని చేస్తున్నారని లేబర్ శాఖ జరిమాన విధించడంతో ఇటుక బట్టీల యజమానులు లేబర్ కార్డుల కోసం ఇప్పుడు దరఖాస్తులు పెట్టుకుంటున్నారని అంటే అధికారులు అటువైపు కన్నెతి చూడకపోవడమే ఇందుకు నిదర్శనం. జిల్లా వ్యాప్తంగా గల ఇటుక బట్టీలపై దాడులు చేపడితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

తల్లిదండ్రులు ఇటుక బట్టీలో పనులు... చిన్నారులు మట్టిలో ఆటలు

పొట్ట చేతబట్టుకుని కడుపు నింపుకోవడానికి వలసలు వస్తున్న వారి చిన్నారుల బంగారు భవిష్యత్తు మట్టిలో పోసిన పన్నీరులా మారింది. చిట్టి చిట్టి చేతులతో ఓనమాలను రాయాల్సిన చేతులు ఇటుక బట్టీల మట్టిలో బాల్యం మగ్గిపోతుంది. ఇటుక బట్టీల్లో పని చేయడానికి వచ్చిన కుటుంబసభ్యుల చిన్నారులకు కనీసం ప్రత్యామ్నాయంగా పాఠశాలలను సైతం ఏర్పాటు చేయకపోవడంతో వారి భవిష్యత్తు అంధకారం అవుతుందని పలువురు మేధావులు అభిప్రాయపడుతున్నారు. చిన్నారులు బట్టిల్లో పనులు చేస్తున్నా సంబంధిత అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం వెనుక అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి.

కార్మికుల శ్రమ దోపిడి చేస్తున్నట్లయితే కేసులను నమోదు చేస్తాం....

ప్రతి ఇటుక బట్టీల నిర్వహణకు సంబంధించి అనుమతులు విధిగా తీసుకోవాలి కొన్ని చోట్ల అనుమతులు లేకుండా నిర్వహణ కొనసాగిస్తున్నారన్న విషయం తమ దృష్టికి వచ్చిందని అటువంటి వారిపై శాఖ పరమైన చర్యలను తీసుకుంటాం. ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులకు ఇంటర్ స్టేట్ మైగ్రేన్ వర్క్ చట్టం ప్రకారంగా లేబర్ కార్డులు తప్పనిసరిగా తీసుకోవాలి. కార్మికుల శ్రమ దోపిడి, స్వేచ్ఛ లేకుండా పని చేయిస్తున్నారన్న విషయం ఇటీవల రావడంతో ఓ ఇటుక బట్టీ నిర్వాహకుడిపై కేసును నమోదు చేయడం జరిగింది.

వేణుగోపాల్, జిల్లా లేబర్ అధికారి , వనపర్తి

నిబంధనలకు లోబడి ఇటుక బట్టీల నిర్వహణ చేయాలి ...

ఇటుక బట్టీల నిర్వహణ చేస్తున్న యజమానులు అన్ని నిబంధనలకు లోబడి నిర్వహణ చేయాలి. అనుమతులు లేకుండా అక్రమంగా ఇటుక బట్టీల నిర్వహణ చేపడితే అటువంటి యజమానులపై చట్టపరమైన చర్యలను తీసుకుంటాం.

యాదగిరి, తాసిల్దార్ వనపర్తి

ఆర్థిక అక్షరాస్యత అవగాహనపై 24న విద్యార్థులకు వ్యాసరచన పోటీలు..

- నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత, డిజిటల్ మరి యు సైబర్ పరిశుభ్రతపై అవగాహన కల్పించేందుకు ఈ నెల 24న 8,9వ తరగతులకు విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ తెలిపారు. లీడ్ బ్యాంక్ ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జిల్లా లోని ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో చదువుతున్న 8,9వ తరగతి విద్యార్థులకు రాత్రి రాత్రే నేను మిలినియర్‌గా మారితే ఆ డబ్బులను ఎలా వినియోగిస్తారు అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించాలన్నారు. పొ దుపు మరియు చక్రవడ్డీ యొక్క శక్తి పెంపు అవగాహనకై స్లోగన్ పోటీలను నిర్వహించాలని, డిజిట ల్ మరియు సైబర్ పరిశుభ్రతపై పోస్టర్ కాంపిటీషన్లను ఈ నెల 24న నిర్వహించి ప్రతి పాఠశాల నుంచి అత్యుత్తమైన వ్యాసరచన, స్లోగన్స్ మరియు పోస్టర్స్‌ను ఎంపిక చేసి అదే రోజు సాయంత్రం 5 గంటల లోగా జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయ జిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డికి అందజే యాలని ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులను ఆదేశించారు.

ఆర్ఎంపీ ఆసుపత్రులను సీజ్ చేసిన జిల్లా వైద్య అధికారులు..

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి22 ప్రభాతవార్త: మండల పరిధిలోని గురువారం మత్తు ఇంజెక్షన్లు ప్రజల ను బానిస చేస్తున్న ఆర్ఎంపీల క్లినిక్‌లపై జిల్లా అ ధికారులు కేటిదొడ్డి, గట్టు మండలంలో ఆకస్మిక దాడులు నిర్వహించి పలు ఆర్ఎంపీ క్లినిక్‌లు సీజ్ చేయడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా వైద్యాధికారి డా.శశి కళ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి దేశాల మే రకు జిల్లా ఉపవైద్యఆరోగ్యశాఖ అధికారి డా.సిద్ద ప్ప, ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.జి.రాజు, జిల్లా వైద్య సిబ్బంది మొత్తం పది మంది ఆర్ఎంపీల ప్రథమ చికిత్స కేంద్రాలు తనిఖీ చేశారు. కేటిదొడ్డి, నంది న్నే కుచ్చినెర్ల, గొర్ల ఖాన్ దొడ్డి, తదితర గ్రామాల్లో ఆకస్మిక తనిఖీలు చేయగా ఆయా చికిత్స కేంద్రాలలో సొంత వైద్యం, ప్రభుత్వం నిషేధించిన మత్తు మందులు వాడుతూ పేషెంట్లను మత్తు మందులకు అలవాటు చేస్తు సెలైన్ బాటిల్స్ ఎక్కిస్తూ ఆర్ ఎంపి డాక్టర్లు దొరికిపోయారు.అదేవిధంగా మెడికల్‌షాపులను కూడా వారే నడుపుతున్నట్లు తనిఖీ లో బయట పడింది. అట్టి ప్రథమచికిత్స కేంద్రాలను కేటిదొడ్డి, నందిన్ని గ్రామాలతో సీజ్ చేయడం జరిగింది. ఇంకో ఆర్ఎంపీ దగ్గర ఉన్న నిషేధిత మందులు తీసుకుని రావడం జరిగిందని తెలిపారు. ఈసందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ ఆర్ఎంపీలు కేవలం ప్రథమ చికిత్స మాత్రమే చెయ్యాలి. ఇంజెక్షన్,సెలెన్లు వాడరాదని, వాడితే నేరంగా పరిగణించి తగు చర్యలు తీసుకుంటామని చెప్పారు. కేటిదొడ్డి మండల కేంద్రంలో సీజ్ చేసిన వారి వివరాలు ఇలా ఉన్నాయి. శ్రీకాంత్, రఘు , కంసాలి కృష్ణ, ఇతని దగ్గర మందులను సీజ్ చేసి తీసుకుని రావడం జరిగింది. మిగితా వారి సమాచారం తెలు సుకుని షాపులను తనిఖీలు చేసుకుని రావడం జరిగిందని అధికారులు తెలిపారు. ఈ కార్యక్ర మంలో డిప్యూటి డియం.హెచ్ఓ, డా.సిద్దప్ప, పార్టీ ప్రోగ్రామ్ ఆఫీసర్ డా.రాజు, ఓడిఎమ్ రామాంజనేయులు, జిల్లా ప్రోగ్రాం కోఆర్డినేటర్ శ్యామ్ సుందర్, మక్కూద్, సూపర్ వైజర్ నర్సిం హులు, హర్యానాయక్, హెల్త్ అసిస్టెంట్ నర్స య్యలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఎంపీ క్లినిక్ సీజ్ చేస్తున్న వైద్యాధికారి సిద్దప్ప

ఆర్ఎంపీ క్లినిక్ సీజ్ చేస్తున్న వైద్యాధికారి సిద్దప్ప

అభివృద్ధిపైనే దృష్టి పెట్టండి..!

రాజకీయాలకతీతంగా టాక్స్ వసూలు
ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి
తైబజార్ వసూలు చేయొద్దని తీర్మాణం

మహబూబ్‌నగర్,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : అభి వృద్ధిపైనే ఈ సంవత్సరం దృష్టి పెట్టాలని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. గురువా రం మహబూబ్‌నగర్ మున్సిపాలిటీలో జరిగిన వా ర్షిక బడ్జెట్, పురపాలక సంఘం సాధారణ సమా వేశాలకు ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ మున్సిపాలి టీ బడ్జెట్‌ను ఉన్నతంగా రూపకల్పన చేశారని ఆ యన చెప్పారు. గత నాలుగు సంవత్సరాలు అభి వృద్ధికి దూరంగా ఉన్న కాలనీలను, స్లమ్ ప్రాంతా లను గుర్తించి త్వరితగతిన అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. సమన్వయంతో పార్టీలకతీ తంగా వార్డులలో అవసరమైన మేర అభివృద్ధికి సంబంధించిన ప్రణాళికలు సిద్ధంచేసి, పలు అభి వృద్ధి పనులు పూర్తి చేయాలని కౌన్సిలర్లను ఆయ న సూచించారు. అందుకే పేదలు, దినసరి కూలీ పనులు చేసి బ్రతుకున్న పేదల కాలనీలోని ప్రజల సంక్షేమానికి కృషి చేయాలని, పేదల కాలనీల్లో సానిటేషన్ వ్యవస్థను, ఆరోగ్య వ్యవస్థపై దృష్టి సారించాలని ఆయన సూచించారు. అండర్ గ్రౌం డ్ డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణానికి సంబంధించిన ప్ర పోజల్‌ను ఇప్పటికే పంపించడం జరిగిందని, వీలై నంత త్వరలో మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్ లను తీసుకుని కేంద్ర అర్బన్ డెవలప్‌మెంట్ మిని స్టర్‌ను కలిసి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేసి తీసుకుని రావడానికి ప్రయత్నిస్తామని, అలా గే రాష్ట్ర ప్రభుత్వం నుంచి రావాల్సిన నిధులు తెచ్చేందుకు కృషి చేస్తానని, మహబూబ్‌నగర్‌కు అమృత్ పథకం కింద రావాల్సిన నిధులు కూడా తెచ్చేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చా రు. చాలా సంవత్సరాల తర్వాత వార్డుల సమస్య లను అధికారుల దృష్టికి, చైర్మన్ దృష్టికి, మా దృ ష్టికి తీసుకుని రావడం సంతోషంగా ఉందని దీనిని బట్టి అభివృద్ధిలో సమతుల్యం లోపించిందని, ప్రజలకు అందుబాటులో ఉంటూ, మున్సిపాలిటీకి వచ్చే ప్రతిపైసా సక్రమంగా ఖర్చు చేసేందుకు కౌ న్సిల్ బాధ్యత తీసుకోవాలని ఆయన సూచించా రు. న్యూమోతినగర్, అంబేద్కర్ కాలనీల్లో పేద వారు నివసిస్తున్న బస్తీలు, కాలనీలో, స్లమ్ ప్రాం తాల్లో అభివృద్ధికి కలిసి సహకరించాలని ఆయన కోరారు. మహబూబ్‌నగర్ మున్సిపాలిటీ పరిధిలో ని కాలనీల్లో ప్రజలకు ఏఏ అవసరాలు ఉన్నాయో గుర్తించి, ఈ ఒక్క సంవత్సరం ఛాలెంజ్‌గా తీసు కుని, మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపిం చాలని ఆయన సూచించారు. నూతన పాలకవర్గం అందరి సూచనలను, సలహాలను తీసుకుంటుం దని,అందరు కలిసి సమిష్టిగా కృషిచేసి,మహా బూ బ్‌నగర్ అభివృద్ధికి కృషిచేసి కలిసికట్టుగా మహా బూబ్‌నగర్ మున్సిపాలిటీని రాష్ట్రంలోని మొదటి స్థానంలో నిలపాలని ఆయన చెప్పారు. గత ప్రభు త్వం 100 కోట్లు ఇస్తున్నాం అని పేపర్లను ఇచ్చిం ది తప్ప, చిల్లిగవ్వ కూడా మంజూరు చేయలేదని చెప్పారు. ఇదే విషయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుని పోయానని, ఆ విషయంపై ము ఖ్యమంత్రి ప్రత్యేకంగా రివ్యూ చేయడం జరిగిందని నాడు ముఖ్యమంత్రి స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ ఇస్తున్నట్లు మోసం చేసిందని చెప్పారు. రాజకీ యాలకతీతంగా మున్సిపాలిటీకి రావాల్సి టాక్స్ ను వసూలు చేయాలని, మన మున్సిపాలిటీ టా క్స్‌ను వసూలు చేయాలని, మన మున్సిపాలిటీ టాక్స్ ఆధారంగా ప్రభుత్వ నిధులు మంజూరవు తాయని అందుకే పెండింగ్‌లో

బడ్జెట్ సమావేశాల్లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

పాల్గొన్న మున్సిపల్ పాలకమండలి, ఎమ్మెల్యే యెన్నం

7లక్షల కోట్లు అప్పు చేసింది బిఆర్ఎస్ ప్రభుత్వం..

6 గ్యారెంటీలు తప్పకుండా అమలు చేస్తాం
సంకిరెడ్డి పల్లికి వారం రోజుల్లో బస్ సౌకర్యం కల్పిస్తాం
వివిధ అభివృద్ధి పనులకు భూమిపూజలు

కొత్తకోట ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: బిఆర్ఎస్ ప్రభుత్వం 7 లక్షల కోట్లు అప్పుచేసి పోయిందని కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడిప్పుడే అన్ని సమకూరుస్తుందని ఇచ్చిన మాట ప్రకారం 6 గ్యారెంటీలు అమలుచేసి తీరుతామని దేవరకద్ర ఎమ్మెల్యే మధు సూదన్‌రెడ్డి అన్నారు.గురువారం కొత్తకోట మండలం కానాయపల్లి గ్రామంలో 10లక్షలతో సీసీరోడ్డు నిర్మాణానికి భూమిపూజ చేశారు. అనంతరం సంకిరెడ్డిపల్లి,బట్టికుంట తండాలో సీసీరోడ్డుకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు.అనంతరం సంకిరెడ్డిపల్లి గ్రామం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వారం రోజుల్లో సంకిరెడ్డిపల్లి గ్రామానికి ఆర్టీసీ బస్ సౌకర్యం కల్పిస్తానని హామి ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన రెండు రోజుల్లో 2 హామీలు అమలు చేశామని గుర్తు చేశారు. మరో రెండు హామీలు అమలు చేశామని గుర్తు చేశారు. మరో రెండు హామీలు వచ్చే నెల లో 5వందలకే గ్యాస్‌సిలిండర్, 200 యూనిట్ల విద్యుత్ సౌకర్యం మా ప్రభుత్వం కల్పిస్తుందన్నారు. రైతులకు 2 లక్షల రుణమాఫీ చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సిద్దంగా ఉన్నాడని తప్ప కుండా రైతులకు మంచిరోజులు రానున్నాయని పేర్కొన్నారు. సం కిరెడ్డిపల్లి గ్రామంలో మీ నాయకుడు అమర్‌రెడ్డి ఏది అడిగిన అది చేయడానికి నేను సిద్దంగా ఉన్నానని తప్పకుండా మీ గ్రామానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానన్నారు. ప్రభుత్వ పాఠశాల విషయంలో తప్పకుండా న్యాయం చేస్తానని తెలిపారు. ముందుగా అమర్‌రెడ్డి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే జిఎంఆర్‌కు బైక్ ర్యాలీతో ఘనం గా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో మాజీ జడ్పిటిసిలు రావు ల జితేందర్ రెడ్డి, బాబు, జిల్లా కార్యదర్శులు బోయిజ్, కృష్ణరెడ్డి, ఎస్సి సెల్ రాష్ట్రఉపాధ్యక్షుడు పల్లెపాగ ప్రశాంత్,మండల అధ్య క్షుడు బీచుపల్లి ప్రధాన కార్యదర్శి నరేందర్‌రెడ్డి, సీనియర్ నాయ కులు రావుల కర్ణాకర్‌రెడ్డి, కోఆప్షన్ మిషేక్ , ముస్తఫా, సాయిలు యాదవన, శివయాదవ్, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

సీసీరోడ్డుకు భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే

కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జిఎంఆర్

టాస్క్‌ఫోర్స్ పోలీసుల దాడుల్లో 31 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ పట్టివేత

నారాయణపేట ప్రతినిధి,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త : మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మరికల్ టౌ న్‌కు చెందిన డి.కిష్టప్ప తం డ్రి బాలప్ప అనే వ్యక్తి చుట్టు పక్కల గ్రామాల ఉంచి పిడి ఎస్ రైస్ సేకరించి పూసల పాడు నుండి కర్ణాటకకు అశో క్ లేలాండ్ వాహనంలో తీసుకువెళ్తున్న సమయంలో పక్కా సమాచారంతో టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి పిడిఎస్ రైస్ వా హనాన్ని పట్టుకుని పోలీస్ స్టేషన్‌లో అప్పగించారు. ఈ సందర్భంగా మరికల్ ఎస్సై మురళి మాట్లాడుతూ ఆర్ఐ కలప్ప పంచనామా అనంతరం 31 క్వింటాళ్ల పిడిఎస్ రైస్ గుర్తించి అక్రమంగా పిడిఎస్ రైస్ తరలిస్తున్న కిష్టప్పపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

పిడిఎస్ రైస్ పట్టుకున్న పోలీసులు

అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత... మరికల్ మండలం పూసల్‌పాడు గ్రామం నుండి మరికల్ మండలానికి తెల్లవారుజాము న ట్రాక్టర్ డ్రైవర్ కండీనర్ పాలెంరఘు తండ్రి రాములు పూసలపా డు గ్రామనికిచెందిన వ్యక్తి అక్రమంగా ఇసుక తరలిస్తున్న సమయం లో టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడులు నిర్వహించి ట్రాక్టర్ పట్టుకొని పోలీస్ స్టేషన్‌లో అప్పగించడంలో జరిగింది. ఈసందర్భంగా ఎస్సై మురళి మాట్లాడుతూ ఎలాంటి పర్మిషన్ లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ డ్రైవర్‌కం యజమాని పాలెం రఘుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరుగుతుందని తెలిపారు.

దేశ వ్యాప్తంగా గుర్తింపు తీసుకొని రావాలి..

- ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో

విద్యను అభ్యసించిన విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించి నియోజకవర్గ పేరు ప్రతిష్టను దేశ వ్యాప్తంగా తీసుకొని రావాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి కోరారు. గురువారం జిల్లా కేంద్రంలోని ఏర్పాటు చేసిన వీడ్కోలు సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాబోవు రోజుల్లో కళాశాలను అన్ని రంగాల్లో అభివృద్ధి పరిచే విధంగా తన వంతు కృషి చేస్తానని వివరించారు. 1964లో ప్రారంభించిన కళాశాల కొంత శిథిలావస్థకు చేరుకుందని, త్వరలోనే వాటిని పునర్ నిర్మాణం చేపట్టి ముందుకు సాగుతామని విద్యార్థులు విద్యలో రాణించి కళాశాలకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకొని రావాలని కోరారు. కళాశాల అభివృద్ధి కోసం తన తండ్రి ఎమ్మెల్సీ కూచకుళ్ల దామోదర్‌రెడ్డి కృషి చేయడం జరిగిందని, అందువల్లే కొన్ని శిలఫలకాలపై ఆయన పేరు ఉందని గుర్తు చేశారు. అనంతరం ఎమ్మెల్యేను శాలువాలతో సన్మానించి మెమోంటో బహుకరించారు. కార్యక్రమంలో జిల్లా ఇంటర్ విద్యాధికారి వెంకటరమణ, కౌన్సిలర్లు కొత్తపల్లి శ్రీనివాసులు, కళాశాల ఉపాధ్యాయులు తదితరులు ఉన్నారు.

విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయండి...

కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: బీజేపీ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న విజయసంకల్ప యాత్ర శుక్రవారం కల్వకుర్తికి వస్తున్న సందర్భంగా విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని బీజేపీ నాయకులు కృష్ణగౌడ్, సురేందర్‌గౌడ్‌లు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024 మూడోసారి కేంద్రంలో మోడీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు మార్చాల నుంచి పాలమూరు, హైదరాబాద్, ఎల్లికల్ చౌరస్తాల మీదుగా భైక్ ర్యాలీ కొనసాగుతుందని, సాయంత్రం 4 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు శివాజీ చౌక్ వద్ద నిర్వహించే కార్నర్ సమావేశాన్ని విజయవంతం చేసేందుకు పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున తరలి రావాలని కోరారు.

ప్రతి ఒక్కరూ దైవ చింతన కలిగి ఉండాలి..

-మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం

కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: నేటి యాంత్రీక ప్రపంచంలో ప్రతి ఒక్కరు దైవ చింతన కలిగి ఉండాలని కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అన్నారు. గురువారం కల్వకుర్తి పట్టణంలోని హరిహర టౌన్‌షిప్‌లో నూతనంగా నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయాన్ని మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యంతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ కేకే సిన్హా ఆలయ అర్చకులు చైర్మన్ ఎడ్మ సత్యం, మాజీ చైర్మన్ రాచోటి శ్రీశైలం, కౌన్సిలర్లు సూర్యప్రకాష్‌రావు, నూనె యాదమ్మలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ దైవమార్గంలో నడిస్తేనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. దైవ మార్గంలోనే ఆధ్యాత్మిక చింతనతోనే దేవుని అనుగ్రహం పొందానికి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో రవిబాబు, ఎస్.కే.సిన్హా, కుషభ, రాజీఎ ప్రసాద్, బికే.సిన్హా, తదితరులు ఉన్నారు.

10వ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు సద్వినియోగం చేసుకోవాలి..

- జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు

కల్వకుర్తి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మండల్, సేవ్ ఎన్విరాన్మెంట్, పబ్లిక్ స్కూల్స్, వందేమాతరం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా నిర్వహించిన అన్ని ప్రభుత్వ పాఠశాలల 10వ తరగతి విద్యార్థుల ప్రేరణ సదస్సు కార్యక్రమంలో కల్వకుర్తి పట్టణంలోని వాసవీ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన డీఈఓ గోవిందరాజులు, వందేమాతరం ఫౌండేషన్ వ్యవస్థాపకులు రవీందర్‌లు హాజరై మాట్లాడారు. పరీక్షల సమయంలో ఎలా చదవాలనే అంశాలపై పలు సూచనలు, సలహాలు అందించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎంఈఓ బాసునాయక్, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

ఘనంగా ముగిసిన విగ్రహ ప్రతిష్టాపనలు..

మల్దకల్, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో రజక కులస్తుల ఆరాధ్య దైవమైన మడివాల మాచిదేవ స్వామి విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు గురువారం నిర్విఘ్నంగా ముగిశాయి.గ్రామానికి చెందిన రజకసంఘం ఆధ్వర్యంలో మాచిదేవ స్వామి తో పాటు ఈశ్వర నంది గణపతి విగ్రహాల యంత్ర ప్రాణ ప్రతిష్టాపన కార్యక్రమంలో శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయం వ్యవస్థాపక వంశీయులు శ్రీ కృష్ణ మాన్య పట్వారి ప్రహ్లాదరావు దంపతులు ఆధ్వర్యంలో హోమం నిర్వహించి పూర్ణాహుతి సమర్పించారు. ఈ సందర్భంగా ఆమర మాట్లాడుతూ రజక కులస్తులు ఆరాధ్య దైవమైన మాచిదేవ స్వామి దేవాలయం నిర్మించడం జిల్లాలోనే మొదటిసారి అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. అర్చకులు రమేశ్ ఆచార్య మధుసూదనాచారి ప్రసన్న రవి వెంకోబరావు ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్టలు ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్ రావు, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ..

శ్రీరంగాపురం మండలం,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : మండల పరిధిలోని నాగసానిపల్లి జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులే ఉపాధ్యాయులుగా బాధ్యతలు వ్యవహరించడం పాఠశాల విద్యార్థులు చాలా ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా హెచ్ఎం పాత్రలో శ్రీవల్లి,కలెక్టర్‌గా రాంచరణ్ తేజ. డీఈవోగా శైలజ,హెచ్ఎం పాత్రగా వ్యవహరించిన శ్రీవల్లి మాట్లాడుతూ,విద్యార్థులు చదువుతో పాటు మంచి లక్షణాలు క్రమశిక్షణ భవిష్యత్తులో నలుగురికి విద్య నేర్పే విధంగా ఉపాధ్యాయుని యొక్క గొప్ప సంకల్పమని తెలిపారు.వీరితోపాటు 11 మంది ఉపాధ్యాయులు బాధ్యతలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జడ్పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి శ్రీనివాసులు,ఉపాధ్యాయులు వెంకటేష్,రాధా,వెంకటేశ్వర్లు,శ్రీధర్,సుధాకర్,శ్రీనివాసులు,న్యాయ నిర్నేతగా ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

సాధించాలనే తపన ఉంటే వికలత్వం అడ్డురాదు...

-సూపరింటెండెంట్ డాక్టర్ రఘు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: సాధించాలనే తపన ఉంటే వికలత్వం అడ్డురాదని సూపరింటెండెంట్ డాక్టర్ రఘు అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ప్రొపెసర్, హెచ్ఓడీ డాక్టర్ శేఖర్ తోటి ఆర్థోపెటిక్ డాక్టర్లతో కలిసి వికలాంగులకు వాకర్స్‌లు డొనెట్ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ అనుకొని సంఘటనలతో రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకొని వికలాంగులుగా మారిన వారు నిరుత్సాహ పడవద్దని, వికలత్వం అనేది శరీరానికే తప్ప మనసుకు, ఆలోచనలకు కాదన్నారు. దివ్యాంగులు వారి అవయ లోపాలను లోపాలుగా భావించి అధైర్య పడవద్దని,సాధించాలనే తపన ఉంటే వికలత్వం అడ్డురాదని, మారుతున్న కాలాన్ని బట్టి దివ్యాంగులు కూడా అన్ని రంగాల్లో ముందుకు సాగాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు వి.శేఖర్, కిశోర్, సుధాకర్, వెంకట్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

పాలమూరు ఎమ్మెల్యే యెన్నంను కలిసిన ట్రస్మా జిల్లా నేతలు..!!

- ప్రైవేట్ స్కూల్స్ టెన్త్ విద్యార్థులకు డిజిటల్ బుక్స్ పంపిణీకి ఎమ్మెల్యే అంగీకారం..

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు డిజిటల్ బుక్స్ పంపిణీ చేస్తున్న నేపథ్యంలో ప్రైవేట్ రికగ్నయిజ్డ్ స్కూల్స్ టెన్త్ విద్యార్థులకు కూడా డిజిటల్ బుక్స్‌ను పంపిణీ చేయాలని కోరుతూ ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ నేతృత్వంలో ట్రస్మా నేతలు గురువారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి క్యాంప్ కార్యాలయంలో స్వయంగా కలిసి విన్నవించుకోగా,సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రైవేట్ రికగ్నయిజ్డ్ స్కూల్స్‌లో టెన్త్ చదివే విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని డిజిటల్ బుక్స్‌ను ఉచితంగా అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు.మహబూబ్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గంలోని ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రైవేట్ స్కూల్స్‌లో టెన్త్ చదివే విద్యార్థిని,విద్యార్థులకు డిజిటల్ బుక్స్‌ను పంపిణీ చేయాలని సమావేశానికి హాజరైన డీఈఓ రవీందర్‌కు సూచించారు.

25న శిల్పారామంలో డిజిటల్ బుక్స్ పంపిణీ :

ప్రైవేట్ స్కూల్స్‌లో టెన్త్ చదివే విద్యార్తులకు డిజిటల్ బుక్స్‌ను ఈ నెల 25న ఉదయం 10గంటలకు తూర్పు కమాన్‌కు సమీపంలోని శిల్పారామంలో పంపిణీ చేస్తున్నట్లు ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ తెలిపారు. మహబూబ్‌నగర్ నియోజకవర్గంలోని ప్రైవేట్ స్కూల్స్ కరస్పాండెంట్లు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లక్ష్మణ్ కోరారు.అడిగిన వెంటనే తమ ప్రైవేట్ స్కూల్స్ టెన్త్ విద్యార్థులకు డిజటల్ బుక్స్ పంపిణీ చేసేందుకు సుముఖత వ్యక్తం చేసిన ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డికి,డీఈఓ రవీందర్‌లకు లక్ష్మణ్ కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యేను కలిసిన వారిలో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్‌తో పాటు ట్రస్మా జిల్లా చీఫ్ అడ్వయిజర్ లక్ష్మణ్‌గౌడ్,లీగల్ అడ్వయిజర్ ఇంతియాజ్,ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి అయూఖ్‌ఖాన్,కోశాధికారి వేణుగోపాల్‌తో పాటు ట్రస్మా పాలమూరు పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డి,ప్రధాన కార్యదర్శి ప్రశాంతి,కోశాధికారి రాఘవేందర్,ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు క్రాంతికుమార్ ట్రస్మా నాయకులు రిషి విద్యాసంస్థల అధినేత వెంకటయ్య,వెంకటేష్,రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు ఒబేదుల్లా కొత్వాల్ తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డిని కలిసిన ట్రస్మా జిల్లా నేతలు

లక్ష్యాలకు అనుగుణంగా బ్యాంకర్లు అర్హులైన లబ్ధిదారులకు రుణాలు అందించాలి...

-నాగర్‌కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి బ్యాంకర్ల సంప్రదింపులకు కమిటీ సమావేశం నిర్వహించారు. జిల్లాలో బ్యాంక్‌లకు కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సమీక్ష సమావేశంలో అదనపు కలెక్టర్ కుమార్ దీపక్ జిల్లాలో యువతకు ఉన్నత విద్యకై ఎక్కువ శాతం రుణాలు అందించడం ద్వారా యువత ఉన్నత విద్య ప్రమాణాలను పొంది వారి బంగారు భవిష్యత్తుకు మైలు రాయి అవుతుందన్నారు. రైతులకు పంట రుణాలు, టర్మ్‌లోన్స్, వ్యవసాయ అనుబంధ రుణాలు విరివిగా అందించాలని అదనపు కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి నాగర్‌కర్నూల్ జిల్లా వ్యవసాయాధారిత ప్రాంతమైనందున పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యతనివ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ పరిశ్రమలు, డీఆర్‌డీఓ తదితర శాఖల ద్వారా ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాల మేరకు బ్యాంకులు యూనిట్ల స్థాపన, చిన్న, మధ్య తరహా, విద్య, గృహ నిర్మాణం, ఇతర ప్రాధాన్యత రంగాలకు అర్హులైన పేద లబ్ధిదారులకు మంజూరు చేయాలని కోరారు. స్వయం సహాయక సంఘాల రుణాలను సకాలంలో తిరిగి చెల్లించే విధంగా బ్యాంకర్లు సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆర్థిక అక్షరాస్యత, నగదు రహిత డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగించాలని బ్యాంకర్లకు సూచించారు. లక్ష్య సాధనలో వెనుకబడిన బ్యాంకర్లు తమ పనితీరును మెరుగుపర్చుకోవాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దన్నారు. ముద్ర రుణాలతో పాటు స్టాండ్ ఆఫ్ ఇండియా క్రింద విరివిగా రుణాలు అందించాలన్నారు. ముఖ్యంగా ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద ధరఖాస్తు చేసుకునే చేతి వృత్తుల వారికి సత్వరమే రుణ సదుపాయం కల్పించాలన్నారు.

బ్యాంకర్లతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ కుమార్ దీపక్

గోల్డ్ మెడల్ సాధించిన సత్యసాయి డిగ్రీ కళాశాల

విద్యార్థిని సన్మానించిన జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పాలమూరు విశ్వవిద్యాలయ పరిధిలో నాల్గవ కాన్వకేషన్‌లో బిఎస్సి విభాగంలో శ్రీ సత్యసాయి డిగ్రీ, పిజీ కళాశాల విద్యార్థిని రుక్సాన బేగంను జిల్లా కలెక్టర్ సంతోష్ బుధవారం అభినందించారు. ఆరు సెమిస్టర్లలో కలిపి 94 పర్సెంటేజ్ సాధించి గోల్డ్‌మెడల్ సాధించింది.పాలమూరు యూనివర్సిటీ పరిధిలో నూరు కళాశాలల నుంచి ఈ అమ్మాయి అత్యధిక పెర్సెంటేజ్ సాధించినందుకు గాను జోగులాంబ జిల్లా కలెక్టర్ బి.ఎం.సంతోష్ విద్యార్థిని కలెక్టర్ కార్యాలయంలో సన్మానించారు. ఈ అమ్మాయి త్వరలో యూనివర్సిటీలో జరిగే ఫోర్త్ కన్వకేషన్ ప్రోగ్రామ్‌లో తెలంగాణ రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా గోల్డ్ మెడల్ అందుకోబోతుంది. ఈ అమ్మాయి ప్రభుత్వం నిర్వహించిన గ్రూప్ ఫోర్త్ నందు జిల్లా ఫస్ట్ ర్యాంకు సాధించింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రూప్ ఫోర్త్ సాధించినందుకు అభినందిస్తూ సివిల్స్ పై దృష్టిసారించాలని సూచించడం జరిగింది. కళాశాల స్థాపించిన అనతి సూచించడం జరిగింది. కళాశాల స్థాపించిన అనతి కాలంలోనే కళాశాల కీర్తి ప్రతిష్టలు పెంచినందుకు కళాశాల కరెస్పాండెంట్ మాకం బీమపల్లి, సత్యసాయి డిగ్రీ కళాశాల, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మాకం వినీలబాలరాజు, వైస్ ప్రిన్సిపాల్ నర్సింహులు, కళాశాల అధ్యాపక బృందం జ్యోతి, సునీత, శారద, ఖయుమ్, అనిల్, అర్షియా, పారిజాత, అనిల్‌కుమార్, విజయ్‌కుమార్ అభినందించారు.

గోల్డ్ మెడల్ సాధించిన రుక్సానను అభినందించిన జిల్లా కలెక్టర్ సంతోష్

మహిళలు సమస్యలపై నిర్భయంగా సంప్రదించవచ్చు...

-నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: జిల్లాలోని మహిళలు, యువతులు ఎలాంటి సమస్యలు ఉన్న నిర్భయంగా పోలీసులను సంప్రదించవచ్చునని జిల్లా షీ టీం ఇన్‌చార్జి అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్ అన్నారు. గురువారం మన్ననూర్ గురుకుల కళాశాలలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మహిళల రక్షణ కోసం షీ టీం, యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్ టీంలు పనిచేస్తున్నాయన్నారు. విద్యార్థినులు, మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడవద్దని, ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల, పాఠశాలల విద్యార్థులకు ర్యాగింగ్, ఈవీటిజింగ్, ఫోక్సో, షీటీం యాంటీ ఉమెన్ ట్రాఫికింగ్‌పై అవగాహన కార్యక్రమాల ద్వారా జిల్లాలో అవగాహన కల్పిస్తున్నామన్నారు. చిన్న పిల్లల రక్షణ విషయంలో పోలీస్ శాఖ పటిష్ట చర్యలు చేపడుతుందన్నారు. మహిళలు సామాజిక మాధ్యమాలైన ఫేస్‌బుక్, వాట్సాప్, ఇన్స్టాగ్రామ్ వినియోగంలో చాలా జాగ్రత్తగా వ్యవహరించాలని, ఫోటోలు, వీడియోలు పోస్టు చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు. నేరుగా సంప్రదించలేని వారు 8712657676 లేదా 100కు సమాచారమివ్వాలన్నారు. కార్యక్రమంలో అమ్రాబాద్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ శంకర్‌నాయక్, ఎస్ఐ నరేష్, షీ టీం ఇన్‌చార్జి ఎఎస్ఐ విజయలక్ష్మి, సిబ్బంది వెంకటయ్య, పద్మ, వెంకట్‌నాయక్, పాఠశాల ప్రిన్సిపాల్ రూపాదేవీ, ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాగర్‌కర్నూల్ జిల్లా అడిషనల్ ఎస్పీ సీహెచ్. రామేశ్వర్

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మౌలానా అబ్దుల్ కలాం వర్ధంతి

గద్వాల్ ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: గద్వాలలో రాజీవ్ మార్గ్ లో రోడ్డు మీద ఉన్న అబ్దుల్ కలాం అజాద్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మౌలానా అబ్దుల్ కలాం భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి అని, అలాగే స్వతంత్ర ఉద్యమంలో చురుకుగా పాల్గొన్న స్వతంత్ర పోరాట వీరుడుగా పేరు తెచ్చుకున్నారన్నారు. అబ్దుల్ కలాం ఆజాద్ గా భారతదేశంలో విద్య ముందు తరాలకి కూడా ఎంతో అవసరంగా ఉండాలనే విద్యాశాఖ మంత్రిగా ఉండి ఎన్నో మార్పులు చేశారు. దాని వల్లనే భారత దేశంలో ఎంతో మంది మేధావులు, శాస్త్రవేత్తలు, ఇలా ఎన్నో రంగాలలో భారతదేశం ముందు ఉండడానికి అబ్దుల్ కలాం ఆజాద్ విద్య మీద ప్రత్యేక దృష్టి పెట్టారన్నారు. ఇలా ఎన్నో మంచి కార్యక్రమాలు చేసి ఘనకీర్తులు సంపాదించిన వ్యక్తులలో అబ్దుల్ కలాం ఆజాద్ ముందు వరుసలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో గద్వాల్ టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇసాక్, మాజీ మర్కెట్ యార్డు వైస్ చైర్మన్ యూసుఫ్, కౌన్సిలర్ డిటిడిసి నరసింహా, మాజీ కౌన్సిలర్ నాగేందర్ యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రెటరీ, జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ షేక్ జమాల్, హఫీజ్, కౌసర్ బెగ్, జాంగీర్, ఇమనియాల్, రాము యాదవ్, కుంట రవి, మలిమందిని, రామ్మగర్మోహన్, నారాయణ, షఫీ, కొత్తపల్లి అక్బర్, హర్కర్ మహెల సమి, అప్సర , కిగాయత్, మోయిన్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అబ్దుల్ కలాం విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న ముస్లిం నాయకులు

పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదు..

ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రేరణ, పున:శ్చరణ తరగతులు

విద్యార్థులు పరీక్షల్లో పదికి పది సాధించాలి

జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) సంచిత్ గంగ్వర్

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: పదవతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే భయపడాల్సిన అవసరం లేదని చదువుకున్న విషయాలను అత్యుత్తమంగా రాసేందుకు ప్రయత్నం చేయాలని వనపర్తి జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వర్ ఉద్భోధించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలోని ఎంబి గార్డెన్స్‌లో ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకుంటున్న పదోతరగతి ఎస్సీ, ఎస్టీ, బిసి విద్యార్థులకు ప్రేరణ, పున:శ్చరణ తరగతులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ విద్యార్థులకు పరీక్షల పట్ల మానసిక సంసిద్ధత ధైర్యాన్ని నింపారు. విద్యార్థులు వార్షిక పరీక్షలు అనగానే అనవసర ఆందోళన పడుతుంటారని ఆందోళన వల్ల చదువుకున్నది. సైతం పరీక్ష రాసే సమయంలో మరిచిపోయే ప్రమాదం ఉంటుందన్నారు. అందువల్ల భయాన్ని వీడి చదువుకున్న వాటిని బాగా రాసేవిధంగా ప్రయత్నం చేయాలని సూచించారు. తద్వారా పదోతరగతిలో మంచి మార్కులు సాధించవచ్చని తెలిపారు. విద్యార్థులందరూ బోర్డు పరీక్షల్లో పదికి పది సాధించాలని సూచించారు. పరీక్షలు అంటే విద్యార్థులకు భయం ఉండకూడదని, ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారం బీరం సుబ్బారెడ్డి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి నుషిత, డిటిడిఓ ఎం. శ్రీనివాసులు, ఇంపాక్ట్ రవీంద్ర ధీర, ఉపాధ్యాయ నిపుణులు శ్రీనివాసులు, నాగరాజు, గోవర్ధన్, మధుసూదన్ , శ్రీనివాసమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్

మున్సిపల్ కమీషనర్‌కు సన్మానం ..

వనపర్తి ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వనపర్తి మున్సిపల్ కమీషనర్‌గా పని చేసి తండూర్ మున్సిపాలిటీ కమీషనర్‌గా విక్రమ సింహారెడ్డి బదిలీ అయ్యారు. గురువారం వనపర్తి మున్సిపాలిటీ కార్యాలయంలో చైర్మన్ గట్టు యాదవ్, వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు విక్రమ సింహారెడ్డిని శాలువా పూలమాలతో ఘనంగా సన్మానించి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్స్ కాగితలలక్ష్మినారాయణ,బండారుకృష్ణ సమ్మద్,నాయకులు ఉంగ్లంతిరుమల్ నాగన్న, ప్రేమనాథ్ రెడ్డి, శేఖర్, కోటిశ్వర్‌రెడ్డి,సిబ్బంది,ఉమామహేశ్వర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఉపాధి అవకాశాలను కల్పించాలి...

-ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి అవకాశాలను కల్పించాలని ఎమ్మెల్యే కూచకుళ్ల రాజేష్‌రెడ్డి అన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని నల్లవెల్లి రోడ్‌లో చిన్న ముద్దనూరు గ్రామానికి చెందిన బుద్దటి నిర్మల జనార్ధన్‌రెడ్డి నూతన ఫంక్షన్‌హాల్ నిర్మాణం కోసం చేపట్టిన పూజా కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై మాట్లాడారు. ఆర్థికంగా ఎదిగిన వారు నిరుద్యోగ యువతీ, యువకులకు ఉపాధి మార్గాలను చూపించాలని, అందుకు తమ వంతుగా ఎంచుకున్న రంగంలో వారికి తోచిన ఉపాధి అవకాశాలను కల్పించాలని కోరారు. కార్యక్రమంలో రఘుమారెడ్డి, వెంకట్‌రెడ్డి, సంతోష్‌రెడ్డి, కౌన్సిలర్ నిజాం, ఖాదర్ పాష ఉన్నారు.

అభివృద్ధిపైనే దృష్టి పెట్టండి..!

మొదటి పేజీ తరువాయి భాగం..

ఉన్న టాక్స్‌ను వసూలు చేయాలని ఆయన సూచించారు. కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు తప్పకుండా అవసరం, ఖచ్చితమైన ప్రణాళికలను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపిస్తే అభివృద్ధికి సంబంధించి ఆర్థిక సహకారం అందుతుందని ఆయన చెప్పారు. మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి మాచక ఆదేశానుసారం ఈ సందర్భంగా 2024.25 సంవత్సరంలో కాంట్రాక్టర్ తైబజార్ వసూలు చేయరాదని మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం చేసింది. కార్యక్రమంలో అదనపు జిల్లా కలెక్టర్ శివేంద్రప్రతాప్, మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, మహబూబ్‌నగర్ మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, వైస్ ఛైర్మన్ షబ

పోలీసు అధికారులతో మాట్లాడుతున్న సివిల్ జడ్జి బి.శ్రీలత

సివిల్ కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కారం

వనపర్తి టౌన్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: జిల్లా న్యాయసేవాధికార సంస్థ, ఆధ్వర్యంలో మార్చ్9వ రోజున జాతీయ లోక్ అదాలత్ వనపర్తి కోర్టు సమ యంలో నిర్వహించ బడుతుందని మొదటి అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.శ్రీలత గురువారం పోలీసు అధికారులతో సమావేశము నిర్వహించడం జరిగింది. రాజిమార్గం ద్వారా కోర్టులలో ఉన్న చిన్న చిన్న తగాదా కేసులను పరిష్కరించు కోవాలని తెలిపారు. కక్ష దారుల ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి అన్ని ఆమె కోరారు. క్రిమినల్, సివిల్ కేసులు లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించాలని రాజి మార్గమే రాజమార్గం ఆమె తెలిపారు.

సబ్ జూనియర్ కబడ్డీ బాలుర విభాగంలో జిల్లాకు మూడోస్థానం

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: సూర్యాపేట జిల్లా చింతలపాలెం, మల్లారెడ్డి గూడెంలో ఈనెల 16 నుంచి 19వరకు జరిగిన 33వ తెలంగాణ రాష్ట్రస్థాయి సబ్ జూనియర్ బాల బాలికల కబడ్డి ఛాంపి యన్‌షిప్‌లో మహబూబ్‌నగర్ జిల్లా బాలుర కబడ్డి జట్టు అత్యుత్తమ ప్రతిభ కనబర్చి లీగ్ దశలో గ్రూపు విన్నర్‌గా నిలిచి నాకౌట్ ప్రీ క్వార్టర్స్, క్వార్టర్స్ మ్యాచ్‌లలో గెలిచి సెమిఫైనల్‌లో మేధ్రల్ జట్టుతో తలపడి మూడవ స్థానం తో సరిపెట్టుకుంది. బాలుర విభాగంలో మూడవ స్థానాన్ని సరిపెట్టుకుంది. బాలుర విభాగంలో మూడవ స్థానాన్ని సాధించిన మహబూబ్‌నగర్ బాలుర కబడ్డి జట్టును జిల్లా కబడ్డి అసోసియేషన్ అధ్యక్షులు బి.శాంతికుమార్, కార్య దర్శి కురుమూర్తిగౌడ్ అభినందించి భవిష్యత్తులో నిరంతర సాధనతో మంచి నైపుణ్యాలను పెంచుకొని రాబోయే రాష్ట్రస్థాయి పోటీలలో మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. శాంతికుమార్ మాట్లాడుతూ జిల్లా కబడ్డి సం ఘానికి యువకుడైన కురుమూర్తిగౌడ్ కార్యదర్శిగా రావడం నిరంతరం సమ యం కేటాయిస్తూ కోచింగ్ క్యాంపులు నిర్వహిస్తూ మంచి ఫలితాలు సాధిం చడంలో సఫలీకృతుడయ్యాడని భవిష్యత్తులో కూడా మంచి ఫలితాలు సాధించాలని సీనియర్ క్రీడాకారులలో మంచి నైపుణ్యాన్ని పెంపొందించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం ఛైర్మన్ కె.బి. శ్రీరాములు, కార్యనిర్వాహక కార్యదర్శి ఉండ్యాల రాజవర్ధన్‌రెడ్డి, కోచ్ మల్లేష్, గణేష్ పాల్గొన్నారు.

విగ్రహాల ప్రతిష్టాపనలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి

పెద్దమందడి, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: మండల పరిధిలోని వెల్టూరు గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహిస్తున్న పూజలు, హోమాలు గురువారంతో ముగిశాయి. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి హాజరై ఆయా ఆలయాల్లో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. చెరువు దగ్గర ఉన్న వేణుగోపాల స్వామి దేవాలయంలో గరుధస్థంభం ప్రతిష్ట కార్య క్రమంలో పాల్గొన్న అనంతరం శివాలయంలో గరుధ స్థంభానికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కట్టమైసమ్మ, పెద్దమ్మ, కర్రెమ్మ, ఊరడమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాలలో పాల్గొనడంతో పాటు ఆంజనేయ స్వామి దేవాలయంలో గణపతి వాగ్రహ ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొని గ్రామ స్తులతో కలిసిపూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు శ్రీని వాస్‌రెడ్డి, బాలచందర్, గ్రామస్తులు వివేక్ సాగర్, గట్లఖానాపురం ఎంపీటీసి దామోదర్, ఖిల్లాఘణపురం సింగిల్‌వండో డైరెక్టర్ సాయిచరణ్‌రెడ్డి, బాబురెడ్డి తదితరులు ఉన్నారు.

తప్పిపోయిన పిల్లల ఆచూకి లభ్యం

పిల్లలు యొక్క వివరాలు తెలుపుతున్న వనపర్తి పట్టణ సిఐ

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వనపర్తి పట్టణంలో మంగళవారం కని పించకుండా పోయిన బాలికల ఆచూకి మంత్రాలయంలో లభ్యం అయిందని పోలీసులు తెలిపారు. ఈ నెల20న తల్లి దండ్రుల ఫిర్యాదుతో కేసు పోలీసులు నమోదు చేశారు. జిల్లా ఎస్పీరక్షిత కె.మూర్తి ఆదేశాలతో విద్యార్థినిల ఆచూకి కోసం గాలింపు చర్యలను పోలీ సులు చేపట్టారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మంత్రాలయంలో బాలికలను గుర్తించిన పోలీసులు కిడ్నాప్ చేసారన్న దానిలో వాస్తవం లేదన్న వనపర్తి పట్టణ సిఐ తెలిపారు.

వార్డులో పేరుకుపోయిన చెత్త చెదారం

29వ వార్డులో చెత్త, చెదారం

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి22 ప్రభాతవార్త: గద్వాల జిల్లా కేంద్రంలోని 29వ వార్డు బురద పేట మసీద్ పక్కల గత మూడు రోజుల నుండి చెత్తా, చెదా రం అలానే ఉంది. మున్సిపల్ సిబ్బంది పట్టించుకోవడం లేదంటూ వార్డు ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. ఇట్టి విషయం పై మున్సిపల్ కౌన్సిలర్ ,చైర్మన్, కమిషనర్, స్పందించాలని వార్డు ప్రజలు కోరుచున్నారు.

కళాశాలలో అభివృద్ధిపై ప్రశంసలు

- రెండో రోజు న్యాక్ బృందం పర్యటన

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: జడ్చర్లలోని డా.బీఆర్ ఆర్ ప్రభుత్వం డిగ్రీ కళాశాలలో న్యాక్ బృందం రెండోరోజు సందర్శించింది. కళాశాలలో వసతులు, తెలంగాణ బొటానికల్ గార్డెన్, ల్యాబ్‌లు, ఔషధ మొక్కల విభాగం పరిశీలించారు. వివిధ మొక్కలను పెంచుతున్న తీరును అభినందించారు. న్యాక్ బృందం అధ్యక్షుడు డా.టీసీ తారానాద్, నిర్వాహక సభ్యులు ప్రొ.కె జయచంద్రారెడ్డి, సభ్యులు డా బీమళన బరాహ్ కళాశాలలో కలియతిరిగారు. అంతరించి పోతున్న మొక్కలవివరాలను అడిగి తెలుసుకు న్నారు. అనంతరం బయోడైవర్సిటీ రీసెర్చ్ అండ్ ఎడ్యుకేషన్ సెంటర్‌ను సందర్శించారు. అక్కడ భద్రపరిచిన అతిపెద్ద జెర్రిపోతు కుబుసాన్ని పరిశీ లించి ఆశ్చర్యానికి గురయ్యారు. కళాశాలలో అభివృద్ధిపై ప్రశంసించి స్వయం ప్రతిపత్తికి దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాలఅప్పీయ చిన్నమ్మ, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ శ్రీనివాసులు, అకాడమిక్ కో ఆర్డినేటర్ రవీందర్‌రావు, సూపరింటెండెంట్ రవి , సిబ్బంది పాల్గొన్నారు.

కళాశాలను సదర్శిస్తున్న న్యాక్ బృందం

అంగరంగ వైభవంగా శ్రీవెంకటేశ్వర కల్యాణం

కల్యాణం జరిపిస్తున్న అర్చకులు

కొత్తకోట, ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: కొత్తకోట కానాయపల్లి నిర్వేన్ పాలెం గ్రామాల సరిహద్దులో గల శ్రీ వెంకటగిరి వెంకటేశ్వర ఆల యంలో గురువారం వెంకటేశ్వర కల్యాణం కన్నుల పండుగగా జరిగిం ది. ఈ కల్యాణ మహోత్సవానికి దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే రావుల చంద్రశేఖర్ రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే రావుల రవీంద్రనాథ్ రెడ్డిలు స్వామివారి కల్యాణంలో పాల్గొన్నారు. ఈ కల్యాణానికి మాజీ ఎమ్మెల్యే రావుల దంపతులు ముత్యాల తలంబ్రాలు, పట్టు వస్త్రాలు తీసుకొచ్చారు. వేదమంత్రాలతో కల్యాణం ఘనంగా జరిగింది. వచ్చిన భక్తులకు నారాయణ రెడ్డి, రావుల రఘువర్ధన్‌రెడ్డి, రావుల కర్ణాకర్‌రెడ్డిలు అన్నదానం చేశారు అనం తరం కల్యాణం జరిపించినఅర్చకులకు రావుల కుటుంబం శాలువతో ఘనంగా సన్మానించి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో కానాయపల్లి మాజీ సర్పంచి రావులసుదర్శన్‌రెడ్డి, ఉప్పరి యాదన్న, జడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, గొల్ల బాబు, నరేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, హోటల్ రాజు, డీలర్ శ్రీను, ఉప్పరి శ్రీను, గోవర్ధన్, వడ్డే నాగరాజు నాయకులు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి

కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని విజయవంతం చేద్దాం

-కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మోతిలాల్‌నాయక్

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మోతిలాల్‌నాయక్

వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: రాబోవు పార్లమెంట్ ఎన్నికల సందర్భం గా శుక్రవారం కల్వకుర్తి పట్టణంలోని కేసీఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించే నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సన్నాహక సమావేశాన్ని దిగ్విజయం చేద్దామని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోతిలాల్‌నాయక్ అన్నారు. గురువారం వెల్దండ మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయధ్వంకా మోగించేందుకు అట్టి నాయకులను, కార్యకర్తలను సన్నద్ధం చేస్తూ ప్రభుత్వ పథకాలపై విస్తృత స్థాయి ప్రచారం చేయడంతో పాటు బీఆర్ఎస్, బీజేపీ మోసపూరిత చీకటి ఒప్పందాలను ప్రజల్లో ఎండగొట్టే విధంగా ముందుకు తీసుకెళ్లామని, కార్యక్రమానికి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరు కావాలన్నారు. ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించే సన్నాహక సమావేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు, సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచంద్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి డాక్టర్ మల్లురవి, ఏఐసీసీ కార్యదర్శి సంపత్‌కుమార్, పీసీసీ ప్రధాన కార్యదర్శి చారకొండ వెంకటేష్‌లతో పాటు ముఖ్య నాయకులు హాజరవుతున్నట్లు తెలిపారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు పర్వత్‌రెడ్డి, పుల్లయ్య, నాయకులు రామస్వామి, శంకర్‌నాయక్, పోలే రాజు, మిసాల అంజయ్య, నిరంజన్, చందు తదితరులు ఉన్నారు.

మాజీ రాజ్యసభ సభ్యుడికి ఘన సన్మానం

టీజీ వెంకటేష్ వివాహ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న జిల్లా ఆర్యవైశ్య ప్రముఖులు

టీజీ వెంకటేష్ దంపతులను గజమాలతో సన్మానించి మెమోంటో బహుకరిస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: మాజీ రాజ్యసభ సభ్యులు టీజీ వెంకటేష్ లక్ష్మిల వివాహ వార్షికోత్స వ దినోత్సవం సందర్భంగా కర్నూలులోని వారి నివాసంలో మర్యాద పూర్వ కంగా జిల్లా ఆర్యవైశ్య మహాసభ, మల్లిఖార్జున సత్రం ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ విద్యాకమిటీ చైర్మన్ మిడిదొడ్డి శ్యాం సుందర్, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చురామకృష్ణ, జిల్లారైస్ మిల్ అసోసి యేషన్ అధ్యక్షులు జూలూరి రమేష్‌బాబు, ప్రధాన కార్యదర్శి బిల్లకంటి రవికుమార్, సత్రం ప్రధాన కార్యదర్శి బలుస శ్రీరాములు టీజీ వెంకటేష్ దంప తులను గజమాల, శాలువాలతో ఘనంగాసన్మానించి ప్రత్యేకంగా తయారు చేసిన ఫోటో మెమోంటోను బహుకరించి అభినందనలు తెలిపారు. సన్మా నించిన వారిలో సత్రం డైరెక్టర్లు మిర్యాల విజయ్‌కుమార్, కామిశెట్టి శ్రీనివాసులు, మేడిశెట్టి సురేష్, ఉప్పు ఆంజనేయులు, ఎస్.ఎల్.ఎన్. రమేష్, మిడిదొడ్డి చంద్రశేఖర్, జిల్లా మహాసభ ప్రచార కార్యదర్శి మిర్యాల రాజయ్య, సంఘం నాయకులు దర్శి సాయిరాజ్, బాలీశ్వర్, రమేష్ ఉన్నారు.

జాతీయస్థాయి అథ్లెటిక్స్ పోటీలో బ్రౌంజ్ మెడల్ సాధించిన బసంత్

మెడల్స్ సాధించిన విద్యార్థులను సన్మానిస్తున్న ఎమ్మెల్యే

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఈ నెల 16 నుండి 18 వరకు గుజరాత్ రాష్ట్రంలో జరిగిన అంతర్ జిల్లాల జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో మక్తల్ ఈనాడు లక్ష్య కోచింగ్ సెంటర్ విద్యార్థి బసంత్ (మహాత్మా జ్యోతిరావు పూలె బాలుర పాఠశాల మక్తల్) అండర్ 14 బాలుర 600 మీటర్ల పరుగులో మూడవ స్థానంలో నిలిచి బ్రౌంజ్ మెడ ల్ సాధించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తన నివాసంలో శాలువాతో సన్మానం చేశారు. పట్టణ కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో నిలిపినందుకు బసంత్‌కు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, అంతా గొప్పగా అథ్లెటిక్స్‌లో శిక్షణ ఇస్తున్న కోచ్ జగదీష్‌కు అభినందనలు తెలి పారు. అలాగే గవినోళ్ల గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ క్రీడాకారులను ఎల్ల వేళలా నేను ప్రోత్సాహం అందిస్తూ ఉంటూ, భవిష్యత్‌లో వారికి అన్ని వేళలా తోడుంటానని తెలిపారు. కోచ్ జగదీష్ మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల నుండి ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపూరి రమేష్ పర్య వేక్షణలో మాశిక్షణ కార్యక్రమం జరుగుతుంది, వారికి ఎలాంటి శిక్షణ ఇవ్వాలో, ఏ విధంగా వారిని మోటివేషన్ చేయాలో ప్రతిదీ కూడా మాకు విశ్లేషిస్తూ వస్తున్న రమేష్‌కు మా తరపున పట్టణ ప్రాంత ప్రజల తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. అలాగే గత 15 సంవత్సరాల నుండి నారాయణపేట జిల్లాకు జాతీయస్థాయి అథ్లెటిక్ పోటీలో పతకం రావడం అనేది ఇప్పుడేఅని ఎమ్మెల్యేకు వారికి ఎలాంటి సహాయం కావాలన్నా చేయడానికి అందరి కంటే ముందు ఉంటారని ఈసందర్భంతా వారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు. కార్యక్రమంలో నారాయణపేట, జిల్లా క్రీడల అధికారి వెంకటేష్ శెట్టి, రాములు, ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, కాంగ్రెస్‌నాయకులునవీన్, భరత్, రాఘవేంద్ర పాల్గొన్నారు.

బ్రిడ్జి ఎత్తు పెంచేదాకా నిర్మాణం చేపట్టవద్దు

ఎత్తు పెంచాలని కోరుతున్న బ్రిడ్జి

అధికారికి వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్రజాసంఘాల నాయకులు, రైతులు

అలంపూరు ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వడ్డేపల్లి మండల కేంద్రం నుండి రాజోలి కి వెళ్లే రోడ్డులో భారత్ మాల జాతీయ రహదారి ఆరు లైన్ల రోడ్డు నిర్మాణం చేపడుతున్నారు. రోడ్డు నిర్మాణంలో భాగ గా రోడ్డు క్రింది భాగాన నిర్మిస్తున్న బ్రిడ్జి నిర్మాణం ఎత్తు పెంచాలని ఎత్తు పెంచేదాకా నిర్మాణం చేపట్ట వద్దంటూ ఆరు లైన్ల జాతీయ రహదారి అధికా రులకు వినతిపత్రాన్ని సమర్పించారు. రాజోలి మండలానికి చెందిన పలు వురు ప్రజాసంఘాల నాయకులు రాజకీయ నాయకులు గురువారం బ్రిడ్జి నిర్మాణం సమీపం నందు గంట పాటు ఆరులైన్ల జాతీయ రహదారి వాహనాలను నిలిపివేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ ప్రజా సంఘా ల నాయకులు ఆంధ్ర తెలంగాణ, కర్ణాటక మూడు రాష్ట్రాలను కలుపుతూ వెళ్లే రహదారి అని ఇక్కడి రైతులు ప్రత్తి, మిరప వరి సుబాబుల్, చెరకు వంటి తదితర పంటలను విరివిగా పండి స్తారని వాటిని విక్రయించేందుకు లారీలలో తీసుకెళ్లేందుకు ఇబ్బందికరంగా ఉంటుందని, ఇబ్బందులు కలగ కుండా కొంతమేరకుఎత్తు పెంచినట్లయితే రాకపోకలకుఎలాంటి అవాం తరం ఉండదని కోరారు. అందుకు స్పందించిన సంబంధిత అధికారులు బ్రిడ్జి నిర్మాణం దగ్గరకు చేరుకుని రహదారి సూచనల మేరకు మేము నిర్మిస్తున్నామంటూ వారు తెలుపుతూ ఇట్టి విషయము మా పరిధిలో లేదంటూ ఇంతకు ముందే కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లామని తెలి పారు. కలెక్టర్ ద్వారా ఈసమస్యను పరిష్కరిం చుకోవాలని అంతవరకు నిర్మాణం చేపట్టమని రహదారి అధికారులైన డీజీఎం జనార్దన్ డిపిఎం రవిచంద్ర కాంత్ హమి ఇవ్వడంతో నిరసన కార్యక్రమం విరమించారు. నిరసన కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచు మర్లపీడు గోపాల్, గోవర్ధన్ రెడ్డి, కురువ వెంకటేశ్వర్లు, తూర్పు గార్లపాడు కోదండ రామిరెడ్డి, సర్వేశ్వర్‌రెడ్డి, అశోక్ రెడ్డి, కెవిపిఎస్ నాయకులు రేపల్లె విజయ్‌కుమార్, కార్పెంటర్ రాజు తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడాలి

మిషన్ భగీరథ అధికారులతో చర్చిస్తున్న చైర్మన్ కేశవ్

● మున్సిపల చైర్మన్ బీఎస్ కేశవ్

గద్వాల్ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: త్రాగునీటి సమస్యలపై మిషన్ భగీరథ, మున్సిపల్ శాఖ, వివిధ శాఖల అధికారులు డిఈఏఈ ఇంజనీరింగ్ అధి కారులు డిఈఏఈ లతో మున్సిపల్ చైర్మన్ బిఎస్ కేశవ్ బుధవారం చర్చిం చారు. గద్వాల పట్టణంలోని గత నెలరోజుల నుండి మిషనన భగీరథ త్రాగునీరు సమస్యలపై పలు వార్డులలో నీటి కొరత ఎక్కువగా ఉన్నందువలన ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చైర్మన్ దృష్టికి కౌన్సిలర్లు తేవడంతో చైర్మన్ స్పంది చారు. ఈ విషయంపై మున్సిపల్ చైర్మన్ బియస్ కేశవ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి మున్సిపల్ అధికారులు డిఈఏఈలతో మిషన్ భగీరథ త్రాగునీటి సమస్య లపై చర్చించడం జరిగింది. ఈ సందర్భంగారాబోయే ఎండకాలంలో దృష్టిలో ఉంచు కుని పట్టణ ప్రజలకు త్రాగునీటి వలన ఎలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని మిషన్ భగీరథ అధికారులు ఐహెచ్‌పి కాంట్రాక్టర్ మోహన్, డిఈ రవిచంద్ర, ఏఈ ఉమైరుని త్రాగునీటి సమస్యలను రెండు మూడు రోజుల్లో పరిష్కరించి పట్టణ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు మున్సిపల్ చైర్మన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీను, మున్సిపాలిటీ అధికారులు డిఈ సందీప్ ,ఏఈ నితీష్ రెడ్డి, వాటర్ లైన్ మెన్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

త్వరితగతిన పనులు పూర్తి చేయాలి

సీసీ రోడ్డును పరిశీలిస్తున్న అధికారులు

అలంపూర్ ఫిబ్రవరి22 ప్రభాతవార్త: అలంపూర్‌లోని జోగులాంబ ఆలయాల సమీపంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రసాద్ స్కీం భవనం నుండి ఆలయాల వరకు సీసీ రోడ్లను త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ప్రసాద్ స్కీం పర్యాటక శాఖ ఎస్సీ ఈ ఎండి సంయుద్దీన్, డిఈ ధన్‌రాజ్, సీఈవెంకటరమణ, ఆదేశించారు. గురువా రం సీసీరోడ్ల నిర్మాణం పనులనువారు పరిశీలించారు. అది విధంగాఆలయ ప్రాంగణంలో ఐమాక్స్ లైట్లు, పార్కింగ్ టైల్స్, డస్ట్ బిన్లఏర్పాటుకుఅనుమతులుఇవ్వాలని ఈఓ కోరగా మంజూరు చేశారు. ఆలయాల అభివృద్ధికి కావలసిన పనుల గురించి ఈఓ అధికారుల దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు.

భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో

సంకల్ప బస్సు యాత్ర

బిజెపి కార్యాకర్తలకు సూచన చేస్తున్న బిజెపి పట్టణ అధ్యక్షుడు

వనపర్తి టౌన్, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: వనపర్తి జిల్లా పార్టీ కార్యాల యంలో వనపర్తి బిజెపిపట్టణ అధ్యక్షుడుబచ్చు రాము ఆధ్వర్యంలో భాం తీయ జనతాపార్టీ సంకల్ప బస్సు యాత్ర ఆధ్వర్యంలో వనపర్తి రాజీవ్ చౌరస్తాలో సాయంత్రం 5 గంటలకు రోడ్ షో ఉంటుంది. బిజెపి నాయ కులు కార్యకర్తలు శ్రేయోభిలాషులు తప్పకుండా రావాలని కోరుతున్నా ను. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి శ్రీశైలం పాల్గొన్నారు. ప్రపంచ దేశాల చరిత్రలోనే భారత దేశాన్ని ఒక విశ్వ గురువు స్థానంలో నిలిపిన మన ప్రియతమ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలోమూడోసారి ప్రధాని కావాలని దేశ ప్రజలు కోరుతు న్నారు. తెలంగాణ రాష్ట్రంలో దాదాపు పార్లమెంటుకు 15 సీట్లు వస్తా యని ప్రజలుగర్వంగా చెబుతున్నారు. నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి బంగారు శృతిని గెలిపించాలని. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబిసి అధికార ప్రతినిధి బి.శ్రీశైలం తెలిపారు. మనతెలంగాణలో విజయ సంకల్ప బస్సు యాత్ర నిర్వహిస్తుంది. వనపర్తిలో ఈ సందర్భంగా తేదీ 24 రెండు 2024 శనివారం సాయంత్రం5 గంటలకు వనపర్తి పట్టణ నానికి విజ య సంకల్ప బస్సు యాత్ర వస్తుంది ఇట్టి యాత్ర సందర్భంగా వనపర్తి లో బస్ డిపో రోడ్డు లో ఐదు గంటలకు రోడ్ షో నిర్వహిస్తుంది కావున పట్టణ ప్రజలు మహిళలు మరియు శ్రేయోభిలాషులు యువకులు బిజెపి నాయకులు మరియు శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి ఈ కార్యక్రమంలో ప్రవీణ్ పట్టణ ఉపాధ్యక్షులు మోహన్ సాగర్ రాయన్నసాగర్ నారాయణ రాములు కార్యకర్తలు పాల్గొన్నారు.

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి

వివాహ వేడుకల్లో పాల్గొన్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

శ్రీరంగాపురం, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: మండల పరిధిలోని నాగసాని పల్లి గ్రామంలో వివాహ వేడుకల్లో మాజీ వ్యవసాయ శాఖ మంత్రి సింగి రెడ్డి నిరంజన్‌రెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. నాగసానిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు గొల్ల వాళ్ళ వాసుదేవుని ఆహ్వానం మేరకు అతని కుమారుడు సురేష్ నాయుడు వివాహానికి మాజీ మంత్రి హాజరై ఆశీర్వదించి తాంబూలాన్ని స్వీకరిం చారు. ఈకార్యక్రమంలో గ్రామమాజీ సర్పంచ్ ఆంజనేయులు నాయుడు, సింగిల్ విండో చైర్మన్ జగన్నాథం, నాయుడు, డీలర్ నాగరాజు, శేఖర్ నాయుడు, రాజుయాదవ్, సురేష్‌గౌడ్, హరీష్‌గౌడ్, మురళి, ఎల్లస్వామి, రాము, రఘు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతానికి గురై పాడి ఆవు మృతి

వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మండల పరిధిలోని అంకమోని కుంట గ్రామానికి చెందిన గుండ్లపల్లి వెంకట్‌నారాయణరెడ్డికి చెందిన రూ.70వేలు విలువ చేసే పాడి ఆవు విద్యుత్‌ట్రాన్స్ ఫార్మర్ వద్ద ప్రమాదానికి గురై మృతి చెందినది. పాడి ఆవు మృతి చెంద డంతో జీవనోపాధి కోల్పోయానని, ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని రైతు కోరారు.

ఎంపీడీఓకు ఘన సన్మానం

వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ఇటీవల వెల్దండ ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన సత్యపాల్‌రెడ్డిని కొట్ర గ్రామ సేవా సమితి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొను గోటి రవీందర్‌రావు శాలువాలతో ఘనంగా సన్మానించారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎంపీడీఓ అధికారులను సమన్వయం చేస్తూ గ్రామా లాభివృద్ధికి కృషి చేయాలన్నారు. సన్మానించిన వారిలో రామస్వామితో పాటు తదితరులు ఉన్నారు.

పంచాయతీ రికార్డుల పరిశీలన

రికార్డులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

వెల్దండ, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: వెల్దండ మండలం బర్మత్‌పల్లి, పెద్దాపూర్ గ్రామాల్లోని వన నర్సరీలు, గ్రామ పంచాయతీలను ఎంపీ డీఓ సత్యపాల్‌రెడ్డి సందర్శించి రికార్డులను పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ ప్రత్యేకాధికారుల పాలనలో కార్య దర్శులు ఎప్పటికప్పుడు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. వేసవి కాలం దృష్ట్యా నర్సరీలో పెరుగుతున్న మొక్కలతో పాటు గ్రామం లో నాటిన మొక్కలకు ఎప్పటికప్పుడు నీరందించి బ్రతికించాలన్నారు. కార్యక్రమంలో ఏపీఓ ఈశ్వర్‌జీ, పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

నారాయణపేట ప్రతినిధి, ఫిబ్రవరి22 ప్రభాతవార్త: జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల జాజాపూర్‌లో ఉపాధ్యాయులుగా విద్యార్థులు మారి పాఠాలు బోధించారు. ఈ స్వయం పరిపాలన దినోత్స వంలో మొత్తం 32 మంది విద్యార్థులు వ్యవహరించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యా యులు, అధికారులుగా వ్యవహరించారు. పాఠశాల ప్రాధానోపాధ్యా యులు బిజికనకప్ప ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. స్వయం పరిపాలన దినోత్స వంలో కలెక్టర్‌గా కార్తీక్, జిల్లా విద్యాశాఖాధికారిగా ఎం. శ్రీకాంత్, మండల విద్యాధికారిగా ఎం. అనిత, పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా కె. నవ్యశ్రీ, ఉపాధ్యాయులు కె. కస్తూరి, శివకుమార్, కృష్ణవేణి, నవీన్, సాయికుమార్, అటెండర్ సాయి, చంద్రకాంత్ స్వయం పరిపాలన దినోత్స వంలో పాల్

బీఆర్ఎస్‌తో పొత్తు లేదు..ఉండదు

- ఎన్నికల కోసమే కోస్గిలో శంకుస్థాపనలు
- బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ
- మహబూబ్‌నగర్‌లో మేధావుల సదస్సు

మాట్లాడుతున్న బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి22, ప్రభాతవార్త: బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకునే ఉద్దేశం అవసరం లేవని, ఇదే విషయాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి స్పష్టం గా చెప్పారని బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ తెలిపారు. మహబూబ్‌నగర్‌లోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో మాజీ ఎంపీ, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యుడు జితేందర్‌రెడ్డి,బీజేపీ రాష్ట్ర కోశాధికారి బండారి శాంతి కుమార్, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్, బంగారు శృతితో పాటు ఇతర ప్రముఖుల సమక్షంలో నిర్వహించిన మేధావుల సదస్సులో ఆమె ప్రసంగించారు. మక్తల్, నారాయణపేట, దేవరకద్ర,మహబూబ్‌నగర్ నియోజకవర్గాల్లో విజయసంకల్ప యాత్ర పూర్తయిందన్నారు. పదేండ్ల లో మోడీ చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్ర మాలను తెలయజేస్తూ యాత్ర కొనసాగుతుంది. దేశం లో మోడీ హయాంలో తీసుకొచ్చిన మార్పును విరిస్తామన్నారు. పదో స్థానంలో ఉన్న దేశాన్ని 5వ స్థానంలో తీసుకెళ్లిన ఘనత మోడీకే దక్కుతుందన్నారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారతదేశంగా తయారు చేయడమే లక్ష్యంగా ముందుకెల్తున్నట్లు చెప్పారు. యాత్రను చూసి ఓర్చుకోలేక పోతున్నారని చెప్పారు. కాంగ్రెస్ నాయకులు భయపడి చేస్తున్నారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి రాష్ట్రానికి ఏం చేశాడని మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. కేసీఆర్ ఢిల్లీకి వెళ్తే బీజేపీతో రహస్య ఒప్పందాలున్నా యంటూ ఆరోపించే వారని, మరి ఇప్పుడు కాంగ్రెస్ నేతలు ఢిల్లీలో కేంద్ర మంత్రులను కలుస్తున్నారు కదా మీకు ఏమైనా ఒప్పందాలు ఉన్నాయో చెప్పాలని ప్రశ్నించారు. కాంగ్రెస్‌తో బీఆర్ఎస్‌కు లోపాయికిరి ఒప్పందం ఉందన్నారు. దుష్ప్రచారాలను నమ్మొద్దని చెప్పారు. రాష్ట్రంలో 17స్థానాలు గెలిపిస్తే కేంద్రంలో రాహుల్ గాంధీ ప్రధానీ అయితాడని, అప్పుడు 6 గ్యారంటీలు అమలవుతాయని సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్నారని, గ్యారంటీల అమలుకు తమకు చేతకాదని ఒప్పుకుంటున్నారని పేర్కొన్నారు. కేంద్రంలో అధికారంలోకి వచ్చేది బీజేపీ అని, మళ్లీ మోడీ ప్రధాని అయితారని ధీమా వ్యక్తం చేశారు. దేశంలో కేవలం మూడు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ,రాష్ట్రంలో బీజేపీ 10-12 స్థానాలు ఎంపీలుగా గెలుస్తున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్లమెంట్ ఎన్నికల కోసమే కోస్గి,కొడంగల్‌లో సీఎం రేవంత్‌రెడ్డి రూ.4వేల కోట్ల పనులకు శంకుస్థాపన చేశారని ఆరోపించారు.కాంగ్రెస్ పార్టీనాయకులు అహంకార ధోరణి వీడాలని, బీఆర్ఎస్ అహంకారం వల్లే అధికారం కోల్పోయిందని చెప్పారు. పాలమూరు -రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికిజాతీయ హోదా విషయం విభజన హామీల్లో ఎందుకు పెట్టలేదని ఆనాడు అధికారంలో ఉన్నది కాంగ్రెస్ పార్టే కాదా అని ప్రశ్నించారు.

సీపీఐ మద్దతు కోరిన 'చల్లా'

సీపీఐ నేతలతో సమావేశమైన వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ నుంచి పోటీలో ఉన్న తనకు మద్దతు ఇవ్వాలని సీడబ్ల్యూసీ ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి సీపీఐ నేతలను కోరారు. గురువారం హైదరాబాద్‌లోని సీపీఐ కార్యాలయంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం శాసనసభ్యుడు కేఎన్ సాంబశివరావు, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డితో వంశీచంద్‌రెడ్డి భేటి అయ్యారు. బుధవారం నారాయణపేట జిల్లాకోస్గిలో జరిగిన బహిరంగ సభలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ అభ్యర్థిగా వంశీచంద్‌రెడ్డి గెలిపించాలని, కొడంగల్ నియోజకవర్గం నుంచి 50వేల మెజార్టీ ఇవ్వాలని కోరిన సంగతి తెలిసిందే. రాష్ట్రంలోనోఇ 17 అసెంబ్లీ స్థానాల్లో తొలి అభ్యర్థిగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ నుంచి వంశీని సీఎం ప్రకటించారు. ఈక్రమంలో పార్టీలో, అటు కార్యకర్తలో నూతన జోష్ నెలకొన్నది.ఈమేరకు వంశీ సీపీఐ నేతలను తనకు మద్దతు ఇవ్వాలని కోరగా పూర్తి సహకారం ఉంటుందని ఆయనకు హామీఇచ్చారు.కార్యక్రమంలో సీపీరాష్ట్ర కార్యవర్గ సభ్యుడు శ్రీనివాసరావు, శంకర్, బాలమల్లేష్, బాలనరసింహ,హేమంతరావు, పేట జిల్లా కార్యదర్శి కొండన్న పాల్గొన్నారు.

యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్

ఉప్పునుంతల,ఫిబ్రవరి 22ప్రభాతవార్త: ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు మేనిఫెస్టోలో యాదవులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చింది. ఇచ్చిన హామీని త్వరలోనే అమలు చేయాలని లేకుంటే జిల్లా కేంద్రాల్లో, నియోజకవర్గంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని యాదవ హక్కుల పోరాట సమితి నాగర్‌కర్నూల్ జిల్లా అధ్యక్షులు కుందేళ్ల శంకర్ యాదవ్, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ప్రభుత్వం ఏర్పడి ఇన్ని రోజులైనా ఎన్నికల ముందు ఇచ్చిన హామీ అమలు దిశగా ఊసే లేదని వెంటనే ఇచ్చిన హామీని అమలు చేయాలని అదేవిధంగా వచ్చే అసెంబ్లీ బడ్జెట్ సమావేశంలో పదివేల కోట్లు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం యాదవులకు గొర్రెల పంపిణీ స్కీంను ఏర్పాటు చేసి మొదటి విడతలో సగం పంపిణీ చేసి రెండవ విడత పంపిణీ విషయంలో చేతులెత్తేసిందని, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న కాస్త స్కీమ్‌ను ఎత్తేయడం జరిగిందని, దీంతో యాదవులు ఆర్థికంగా ఎదగాలంటే గొర్రెల స్కీమును మళ్లీ ఏర్పాటు చేసి యూనిట్ ధర ప్రకారం నగదు బదిలీ పథకాన్ని అమలుపరిచి లబ్దిదారుని అకౌంట్‌లో డబ్బులు వేసేవిధంగా ఆలోచించాలన్నారు. ఈ విధానం వల్ల రీ సైక్లింగ్, దళారీ వ్యవస్థను అరికట్టవచ్చని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో గొర్రెల పంపిణీ స్కీం వల్ల లబ్దిదారులుచాలా వరకు దళారీ వ్యవస్థ వల్ల మోసపోయారని ఆయన గుర్తు చేశారు.నాగర్‌కర్నూల్ జిల్లా వ్యాప్తంగా అన్ని నియోజకవర్గాల్లో అర్హులైన యాదవులకు నామినేటెడ్ పదవులను కేటాయించాలనిలేని ఎడల పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు.

కొత్త వ్యక్తులను చూసి భయపడ్డా హాస్టల్ విద్యార్థులు!

ప్రభుత్వ బాలుర వసతి గృహము

మూసాపేట, ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: మూసాపేట మండల కేంద్రంలోని బాలుర వసతి గృహంలో హాస్టల్ విద్యార్థుల సమాచారం ప్రకారం బుధవారం రాత్రి సమయంలో ఎవరో గుర్తు తెలియని ఇద్దరు మగవాళ్లు ఇద్దరు ఆడవాళ్లు హాస్టల్ పిల్లలని భయభ్రాంతులకు గురి చేశారు. కొద్ది రోజులుగా పిల్లల్ని ఎత్తుకుపోయే ముఠాలు తిరుగుతున్నాయని వినికిడి వస్తున్న సమ యంలో బుధవారం రాత్రి 9.30 గం.ల సమయంలో హాస్టల్లో ఉంటే పిల్ల లు శివజ్ లక్ష్మికాంత్, తరుణ్, ముగ్గురు టాయిలెట్ కోసం బయటకి రాగా నలుగురు వ్యక్తులు అనుమానాస్పదంగా గేటు దగ్గరికి వచ్చి ఆ ముగ్గురిని సైగలతో పిలిచారు. పిల్లల్ని ఎత్తుకుపోయే వ్యక్తులు అని భయపడి కేకలు వేస్తూ హాస్టల్ గదులలోకి వెళ్లి తలుపులు వేసుకున్నారు. ఆ అరుపులు విని హాస్టల్‌లో పక్కలో నివసించే ఇండ్ల వారు కొంతమంది వచ్చి పిల్లలకు ధైర్యం చెప్పి చుట్టు పక్కల చూడగా ఎవరు కనిపించలేదు. వెంటనే పోలీస్ వారికి సమాచారం ఇవ్వగాఎస్సై సుజాత అక్కడికి చేరుకొని పిల్లలుధైర్యంగా ఉండాలని తెలిపారు. గ్రామాల్లో ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా కనిపించినా 100కులేదా ఈనంబర్‌కు 8712659352కు ఫోన్‌చేసి సమాచారం ఇవ్వాలని ఎస్సై సుజాత తెలిపారు.రాత్రిపూట పిల్లలకు తోడుగా వాచ్‌మెన్ గాని వర్కర్స్ గాని ఎవరు ఉండకపోవడంతో పిల్లలు భయంతో బిక్కుబిక్కుమని నిద్రిస్తున్నారు. విషయం తెలుసుకున్న సోషల్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ పాండు గురువారం హాస్టల్‌ను సందర్శించి పిల్లలు అడిగి సమాచారం తెలుసుకున్నారు. రాత్రి పూట కాపలా ఉండే వర్కర్స్ బుధవారం డ్యూ టీలో లేకపోవడంతో వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ హాస్టల్ ప్రాంగణంలో సిసి కెమెరాలు ఉన్నాయి కాని నెట్‌వర్క్ ఇవాళ పనిచేయడం లేదని సిసి కెమెరాలను బాగు చేస్తామని తెలిపారు.

ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మారని సీఎం, మంత్రి ఫోటోలు

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: రాష్ట్రంలో ప్రభుత్వం మారి దాదాపు రెండు నెలలు గడుస్తున్నా ప్రభుత్వ అధికారిక వెబ్‌సైట్‌లో మాత్రం ఫోటోలు మారలేదు. కేసీఆర్ ప్రభుత్వం పడిపోయి కాంగ్రెస్ పార్టీ సీఎంగా రేవంత్‌రెడ్డి స్వీకారం చేసి 70 రోజులు పూర్తయ్యాయి. అయినప్పటికీ తెలంగాణ స్టేట్ ఎడ్యుకేషనల్ ఇన్ ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ వెబ్‌సైట్ లో మాత్రం సీఎం కేసీఆర్, విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, కార్పొ రేషన్ చైర్మన్ రావుల శ్రీధర్ రెడ్డి ఫోటోలే దర్శనమిస్తున్నాయి. పాలకులు మారినా పాలసీలు మారినా ప్రభుత్వ వెబ్‌సైట్‌లో మాత్రం గత పాలకులే దర్శనమివ్వం అధికారుల పనితీరుకు నిదర్శనంగా కనిపిస్తోంది.

శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ చెన్నకేశవ స్వామి వారికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: గద్వాల పట్టణంలో శ్రీశ్రీశ్రీ భూలక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో శ్రీ భూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు గద్వాల జాతర సందర్భంగా వేద బ్రాహ్మణులు పూర్ణకుం భంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. శ్రీభూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవాలు పురస్కరించుకుని కళ్యాణ మహోత్సవ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్‌రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారని జరిగింది. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవ త్సరం కూడా అంగరంగ వైభవంగా శ్రీభూలక్ష్మి చెన్నకేశవ స్వామి బ్రహ్మో త్సవాలు ఘనంగానిర్వహించారు.స్వామి వారి ఆశీస్సులతో గద్వాల నియో జకవర్గ ప్రజలందరికి అన్ని రంగంలో అభివృద్ధి చెందాలి. రైతులకు సకాలం లో వర్షాలు కురిసే పంటలు మంచిగా పండి గిట్టుబాటు ధరలు రావాలి. ప్రజలందరూ ఆయురారోగ్యాలతో అష్టఐశ్వర్యాలతో నిండు నూరేళ్ల సుఖ సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా స్వామి వారిని కోరుకోవడం జరిగింది.నావంతు సహాయసహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు.

మూఢనమ్మకాలు,బాల్య వివాహాలులపై మహిళాలకు అవగాహన కార్యక్రమం

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 22,ప్రభాతవార్త: వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి,ఐపీఎస్ ఆదేశాను సారం వనపర్తి జిల్లా ఎహెచ్‌టియు (మానవ అక్రమ రవాణా నిరోధక విభాగము) వనపర్తి టౌన్ లోని కృష్ణవేణి హై స్కూల్ లో ఎహెచ్‌టియు యొక్క కార్యకలాపాలు,ఈవ్ టీసింగ్ గురించి, మహిళలపైచిన్నారులపైజరుగునేరాలు,మూఢనమ్మకాలు, బాల్యవివాహాలు, మహిళా రక్షణ,సైబర్ నేరాలు మొదలగు విషయాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎహెచ్‌టియు ఇంఛార్జి ఎస్ఐ శ్రీఅంజద్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో చిన్న పిల్లలను గుర్తు తెలియని వ్యక్తులు తీసుకు వెళ్తుతున్నారని వస్తున్న వార్తలు పూర్తిగా ఆ వాస్తవమని ఎవరైనా కొత్త వ్యక్తులు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం గానీ 100 డయల్‌గాని సమాచారం ఇవ్వాలని కోరారు. కొంతమంది వ్యక్తులు సోషల్ మీడియాలో ఫేక్ వార్తలు ఫేక్ వాయిస్ మెసేజ్‌లు పెడుతున్నారని అలాంటి వాటిని నమ్మొద్దు అన్నారు తప్పుడు వార్తలు సృష్టించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని,షీ టీం అంటే ఏమిటీ ? ఇది ఎలా పని చేస్తుంది ? షీ టీం ను ఎలా సంప్రదించాలి, యు టీజింగ్,హ్యూమన్ ట్రాఫిక్ కింగ్,ఉమెన్ హెల్ప్ డెస్క్‌లు,ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం, బాల్య వివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు ఇంటర్నెట్ భద్రత మా చేతుల్లో ఉంది మీ సమాచారాన్ని రక్షించండి సైబర్ స్టాకర్లు పిల్లల సైబర్ భద్రతను ఎలా నరటాప్ చేస్తున్నారో మీ వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దు,సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవలసిన రక్షణ మరియు భద్రత కొలత ల గురించి చిన్నపిల్లలను వెట్టిచాకిరి నుండి బయటపడేది వారి బాల్యాన్ని అందమైన జీవితంగా మలచుకోవడానికి బాటలు వేయాలని అని తెలిపినారు.అదేవిధంగా ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలకార్మిక చట్టం కింద శిక్షార్హులు అవుతారని,14 సంవత్సరాలలోపు బాలబాలికలను పనిలో పెట్టుకోకూడదని,అదేవిధంగా గృహాల నందు పిల్లలను ఇంటి పని చేయడానికి పెట్టుకున్నా వారు కూడా ఈ చట్టం కింద శిక్షార్హులు అవుతారని,బాలలు ఎవరైనా తమ ప్రాంతాల్లో పనిచేస్తున్నట్లు తెలిస్తే 1098 కి సమాచారం అందించాలని తెలిపారు బాల్యం ఎంతో ముఖ్యమైనదని అట్టి బాల్యాన్ని కాపాడాల్సిన బాధ్యత సమాజంలో ప్రతి పౌరుని పై ఉన్నదని అన్నారు.అలాగే మహిళలను ఉద్దేష్యించి తెలుపుతూ ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని ఉన్నత చదువులు చదువుకొని ఇంకా ఉన్నతమైన ఉద్యోగాలు సాధించాలని తెలిపారు.ఎలాంటి ఆపద సమయంలో నైనా డయల్ 100 కు కాల్ చేసి పోలీస్ వారికి సమాచారం ఇవ్వాలని అన్నారు.మహిళలు మరియు చిన్న పిల్లల తెలియజేశారు.మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎహెచ్‌టియు ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఆకతాయిలు 1091/181, చైల్డ్ హెల్ప్ లైన్ 1098/112, సైబర్ క్రైమ్ 1930 నంబర్లకు ఫోన్ చేసి కానీ,వాట్సాప్ ద్వారా కానీ ఫిర్యాదులు చేయవచ్చు,ఫిర్యాదును అందుకున్న వెంటనే ఎహెచ్‌టియు పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు.ఈ కార్యక్రమంలో కృష్ణవేణి హై స్కూల్ ఉపాధ్యాయులు మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రీన్ ట్రిబ్యునల్ నిబంధనలు పాటించాలి : అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి22 ప్రభాతవార్త: బోరు బావుల ద్వారా భూగర్భ జలాలను వినియోగించే పరిశ్రమలు, వాణిజ్య అవసరాలు, వాహన సర్వీసింగ్ సెంటర్లు, వాటర్ ప్లాంట్లు, యాజమాన్యాలు ప్రభుత్వం నీటి పారుదల, కమాండ్ ఏరియా డెవలప్‌మెంట్ శాఖ ద్వారా నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ మార్గదర్శకాల ననుసరించి జారీ చేసిన జిఒ నం 15 నిబంధనలు పాటించాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) మోహన్‌రావు తెలిపారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలోని అదనపు కలెక్టర్ (రెవెన్యూ)కార్యాలయంలో భూగర్భజలశాఖ అధికారులతో జిల్లాస్థాయి విజిలెన్స్ కమిటి సభ్యులతో ప్రభుత్వం జారీ చేసిన నిబంధనల అమలుపై సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ భూగర్భ జలాల నియంత్రణకు జిఒ నం. 15 ద్వారా జారీ చేసిన నిబంధనలు వివరిస్తూ వినియోగదారులు కమర్షియల్ బోర్లకు మీటర్లనుతప్పకుండా ఏర్పాటుచేసుకోవాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర నీరు, భూమి, చెట్లచట్టం (వాల్టా చట్టం), 2002 లోని సెక్షన్ 45(1) కింద జారీ చేయబడిన తెలంగాణ రాష్ట్రనీరు, భూమి, చెట్ల నియమాలు, 2004లోని నియమాలు 20,26 ద్వారా అందించబడిన అధికారాలు అమలు చేస్తూ ప్రభుత్వం నిబంధనలు జారీ చేసినట్లు వివరించారు. నీటి వృధాను అరికట్టేందుకు క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేస్తూ నిబంధనలకు విరుద్ధంగా బోర్లు ఉంటే వాటిపై జరిమానాలు విధించాలని నిర్దేశించింది.భూగర్భ జల వనరుల శాఖ గ్రామాల్లో, పట్టణాలలో, వాటర్ ప్లాంట్లు, బోర్ల యజమానులకు నిబంధనలు పాటించేలా అవగాహన కలిగించాలని అన్నారు. భూగర్భ జలాలు ఉపయోగించే భారీ పరిశ్రమలు, రైస్‌మిల్లులు వాటర్ సర్వీస్ సెంటర్లు,వాడే నీళ్లపైసెస్ వసూలు చేసేందుకు నోటీసులను జారీ చేయడం జరుగుతుందని అన్నారు. కొత్త నీటిచట్టం ప్రకారంనీటి వాడకం ఆధారంగా నిర్దేశిత కాలానికి ప్రభుత్వం రుసుములు నిర్ణయించినట్లు తెలిపారు. గృహాలు, మిషన్ భగీరథ (ఆర్‌డబ్ల్యుఎస్) త్రాగునీటి సరఫరా, సైనిక బలగాలు, వ్యవసాయం తదితర అవసరాలకు మినహాయింపు వర్తిస్తుందని అన్నారు. నీటి ప్లాంట్లు, పరిశ్రమలు, మైనింగ్ ప్రాజెక్టులు,రైస్‌మిల్లులు, హోటళ్లు, రిసార్ట్స్,అపార్టుమెంట్లు తదితర వాణిజ్య అవసరాలకు వినియోగించే వాటిపై రుసుములను చెల్లించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. నీటి ప్లాంట్లకు మూడేళ్లు, మైనింగ్ ప్రాజెక్టులకు 2 ఏళ్లు, అపార్టుమెంట్ల వారికి 5 ఏళ్లకు అనుమతిస్తారని, రెన్యూవల్ చేయించుకోవాలని తెలిపారు.అపార్టుమెంట్లలో నీటిని వినియోగించే బోర్లు రూ.10 వేలు, నీటి ప్లాంట్లు రూ.14,500, మైనింగ్ ప్రాజెక్టులు రూ. లక్ష, పరిశ్రమలకు రూ. 14,500,శిక్షణ కేంద్రాలకు రూ.10 వేల చొప్పున ప్రభుత్వానికి రుసుమును చెల్లించాలని తెలిపారు. నిబంధనలు అతిక్రమిస్తే జరిమానాలు విధించనున్నట్లు తెలిపారు.ప్రతి కమర్షియల్ బోరుకు తప్పనిసరిగా డిజిటల్ ఫ్లో మీటర్ ఏర్పాటు చేసుకోవాలని, రోజు ఎన్ని లీటర్ల నీటిని భూగర్భజలంలో నుంచి తోడారో వివరాలు పక్కాగా ఉండాలని, బోరులోపల భూగర్భ జలంఎంతఉందో నీటి మట్టాలను తెలుసుకోవడానికి ఫిజియో మీటర్‌ను ఏర్పాటు చేసుకోవాలని ఆ మీటర్ ద్వారా నీటి మట్టాల వివరాలను భూగర్భ జల వనరుల శాఖకు ప్రతినెల నివేదిక పంపించాలని, ప్రతి నీటిప్లాంట్‌పద్ద ఇంకుడుగుంతను తప్పనిసరిగా నిర్మించాలని ,లేకుంటే 5 వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. కలుషిత నీటిని బయట మురుగు కాలువల్లోకి వదిలేయరాదని, ఈ నిబంధనను పాటించకపోతే రూ.10 వేల జరిమానా విధించనున్నట్లు, రోజు ఒకబోరు నుంచి ఎంత నీటిని వినియోగించుకున్నామో దానిని లాగ్ బుక్‌లో నమోదు చేయాలని,లేకపోతే రూ.5 వేల జరిమానా వాటర్ ట్యాంకర్లకు రిజిస్ట్రేషన్ తప్పనిసరి, లేకపోతే రూ. 5 వేల జరిమానా విధించనున్నట్లు తెలిపారు. సమావేశంలో డిఎస్పీ పి. వెంకటేశ్వర్లు, డిఆర్‌డిఓ నర్సింహులు, భూగర్భ జలశాఖ డిడి రాజేంద్రకుమార్, పరిశ్రమల శాఖ జిఎంవి బాబురావు, రాజాపూర్, బాలానగర్, జడ్చర్ల తహసిల్దార్‌లు పాల్గొన్నారు.

బిజెపివి విహార యాత్రలు

- డిసిసి అధ్యక్షుడు, దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి మూడు నెలలు కూడా కాలేదని, సీఎం రేవంత్‌రెడ్డి నేతృత్వంలో పాలనపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని డిసిసి అధ్యక్షులు, దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి అన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో గురువారం ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. బిజెపి నాయకులు చేపట్టిన సంకల్ప యాత్ర కాదు విహారయాత్రలా ఉందని ఎద్దేవా చేశారు. జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండు రోజుల్లో రెండు గ్యారంటీ పథకాలు అమలు చేశామని, మరో వారం రోజుల్లో 200ల యూనట్ల వరకు ఉచిత విద్య, రూ. 500లకే సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈరోజు బిజెపి పాలిత రాష్ట్రాలు కూడా తెలంగాణను ఆదర్శంగా తీసుకుంటున్నట్లు తెలిపారు. కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, కేంద్ర మంత్రిగా ఉండి జిల్లాకు ఏమి చేశారో చెప్పాలన్నారు.పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా తీసుకురావడంలో విఫలమయ్యారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా లబ్దిపొంది ఎమ్మెల్యేగా, మంత్రిగా పని చేసిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ కేంద్రం నుంచి జిల్లాకు ఏ పనులు తీసుకొచ్చారో, పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు జాతీయ హోదాకోసం ఎందుకు మాట్లాడలేదో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. జిల్లాకు మంజూరైన సైనిక్ స్కూల్ మధ్యప్రదేశ్ రాష్ట్రానికి తరలిపోయినప్పుడు డికె అరుణ ఎందుకు పట్టించుకోలేదని ప్రశ్నించారు.కర్ణాటకలోని అప్పర్‌బద్ర ప్రాజెక్టుకు జాతీయ హోదాఇవ్వడంతో నడిగడ్డ ప్రాంతంలోని 80 వేల ఎకరాలకు నష్టం జరిగిందన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, కోయిల్‌సాగర్ ప్రాజెక్టులు కాంగ్రెస్ అధికారంలోకి ఉన్నప్పుడూ కట్టినవి అని గుర్తు చేశారు. దేశాన్ని ఆర్థిక, ఐటి రంగాల్లో అభివృద్ధి చేసింది కాంగ్రెస్ పార్టీయేనని అన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు ఒక్కటేనని, ఈ విషయం ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలకు తెలిసిందన్నారు. ఉమ్మడి జిల్లాలో రెండు, తెలంగాణలో 14 ఎంపి సీట్లు కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లామీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్, నాయకులు సిరాజ్‌ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, అజ్మత్ అలీ, ఫయాజ్, ఫక్రుద్దిన్ ఖురేషీ, అబ్దుల్ హక్,సుభాష్, బాలస్వామి పాల్గొన్నారు.

లక్ష్యంతో చదవాలి : మాజీ మంత్రి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 22 ప్రభాతవార్త: ప్రతి ఒక్కరు ఒక లక్ష్యం పెట్టుకొని చదువు సాగించాలని మాజీ మంత్రి శ్రీనివాస్‌గౌడ్ సూచించారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని రైస్‌మిల్ అసోసియేషన్ భవన్‌లో గిరిజన విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన వ్యక్తిత్వ వికాస సదస్సులో ఆయన మాట్లాడారు. విద్యార్థులు చదువుకునే సమయంలో సెల్ ఫోన్ సినిమాలు వంటి అంశాలపై దృష్టి పెట్టవద్దని కోరారు. చదువుకునే పిల్లలకు తల్లిదండ్రులు సెల్‌ఫోన్లు ఇవ్వవద్దని కోరారు. చాలామంది సామాజిక మాధ్యమాలు, సెల్‌ఫక్షన్‌లో ఆటలపై దృష్టి సారించి చదువును నిర్లక్ష్యం చేస్తున్నారని చెప్పారు. ఇతర పిల్లలతో తల్లిదండ్రులు వారి పిల్లలను పోల్చవద్దని వారిలో ఉన్న ఆసక్తిని గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. పెద్దగా అయిన తరువాత తల్లిదండ్రులను జాగ్రత్తగా చూసుకోవాలని, నిర్లక్ష్యం వహించవద్దని కోరారు. చాలామంది చదివి ఉన్నత స్థానాలకు తీసుకువచ్చిన తల్లిదండ్రులను నిర్లక్ష్యం చేసి అనాథ ఆశ్రమాలలో పెడుతున్నారని, ఎవరు ఇలా చేయవద్దని చెప్పారు. అబద్దాలు, అసత్య ప్రచారాలు ఒకే సారే జనం నమ్ముతారు, తరువాత నిజం తెలుసుకుని మా వెంట ఉంటారనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాల య సంస్థ ఛైర్మన్ రాజేశ్వర్‌గౌడ్, గిరిజన విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు రవిందర్ పాల్గొన్నారు.

రూ.2లక్షల ఇన్సురెన్స్ చెక్కు అందజేత

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 22, ప్రభాతవార్త: అధికారంలో ఉన్నా లేకున్నా తాము ఒకేలా ఉంటామని, ప్రతి కార్యకర్తను కడుపులో పెట్టుకొని చూసుకుంటానని బీఆర్ఎస్ పార్టీ మహబూబ్‌నగర్ జిల్లా అ